నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
1
ఆదివారం 13 ఆగస్టు 2023

కార్మికుల కనీస వేతనం ఇవ్వాలి

నవతెలంగాణ-చండూరు

మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సీఐటీయూ చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయగౌడ్ అన్నారు. శనివారం స్థానిక మార్కెట్ యార్డులో మిషన్ భగీరథకార్మికుల సమావేశం మొగుదాల వెంకటేశం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం మిషన్ భగీరథ కార్మికుల చండూరు మండలం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ అధ్యక్షులుగా పెద్దగోని సత్యనారాయణ, కార్యదర్శిగా ఆవుల శ్రీను, ఉపాధ్యక్షులుగా పులకరం వెంకన్నతో పాటు కమిటీ సభ్యులుగా పాలకూరి యాదయ్య, చెరుకు బిక్షం, మోగుదాల రవి, షివర్ల యాదయ్య, నకరకంటి లింగయ్య, నల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

14న ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 14న నకిరేకల్ పట్టణంలోని యూటీఎఫ్ భవనంలో హైదరాబాద్ మహాలక్ష్మి కంటి ఆస్పత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు యానాల కృష్ణారెడ్డి, అధ్యక్షులు చాపల అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పట్టేటి కృష్ణయ్య తెలిపారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచితంగా కంటి ఆపరేషన్లు కూడా నిర్వహించనున్నట్లు చెప్పారు.



బీఆర్ఎస్ లీడర్లదే... కీ రోల్

సంక్షేమ పథకాల అమలులో వారిదే రాజ్యం

- వాళ్లు చెబితే ఓకే.. లేకుంటే రిజక్ట్
- దళిత బంధు, బీసీ రుణాల్లో ఫైనల్ డెసిషన్
- గృహలక్ష్మీ పథకంలోనూ సేమ్ సీన్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోన్న సంక్షేమ పథకాల అమలును అధికార బీఆర్ఎస్ లీడర్లే శాసిస్తున్నారా..? అంటే అవుననే సమాధానమే వినిపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఏ పథకంలో లబ్ది పొందాలని భావించినా.. సదరు ప్రాంత బీఆర్ఎస్ పార్టీ అనుమతి తప్పనిసరిగా మారిందనే ఆరోపణలు లేకపోలేదు. సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకునే అప్లికేషన్ ఫారాల్లోనూ పార్టీ ప్రతినిధి హోదా సంతకాన్ని నమోదు చేసేలా రూపొందించడం కొసమెరుపు.ఫలితంగా సంక్షేమ పథకాలు అర్హులైన వారికి కాకుండా పార్టీ ప్రతినిధి ఆశీస్సులు ఉన్నవారికే దక్కుతుండడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా ఇటీవల కాలంలో దళితబంధు, బీసీ రుణాల అప్లికేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. అయితే దళితబంధు దరఖాస్తు ఫారంలో అధికారికంగా బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి సంతకం చేసేలా ఫామ్‌ను అధికారులు రూపొందించారంటే.. వారి ప్రయారిటీ ఏంటనేది అర్థం చేసుకోవచ్చు. సాధారణంగా ఏ సంక్షేమ పథకానికైనా దరఖాస్తు చేసుకుంటే.. వారిలో అర్హులను గుర్తించి.. అధికారులు ఫైనల్ జాబితాను రూపొందిస్తారు. కానీ ప్రస్తుతం మాత్రం ఉమ్మడి జిల్లాలో ఎక్కడా ఆ పరిస్థితి కన్పించడం లేదు. ఎంతమంది దరఖాస్తులు చేసుకున్నా.. వారికి అర్హతలు ఉన్నా.. పార్టీ ఇన్‌చార్జి ఆశీస్సులు లేకపోతే వృథానే అని చెప్పక తప్పదు.

ఒక్కో ఇన్‌చార్జికి నాలుగు యూనిట్లు..: అసెంబ్లీ ఎన్నికల సీజన్ ఊపందుకోవడంతో ఆయా గ్రామాలు, వార్డుల ఇన్‌చార్జిలకు ఎమ్మెల్యేల వద్ద విపరీతమైన ప్రయారిటీ పెరిగింది. ఇన్నాళ్లూ కనీసం సొంత పనికోసం వెళితే పట్టించుకోని ఎమ్మెల్యేలు.. స్వయంగా వారే ఫోన్ చేసి పిలిపించుకుని మాట్లాడుతుండడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారుతోంది. ఈ క్రమంలోనే గ్రామ బీఆర్ఎస్ ఇన్‌చార్జి, పట్టణాల్లోనైతే.. వార్డు ఇన్‌చార్జిలకు అనధికారికంగా సర్వ హక్కులు కల్పించారని చెప్పొచ్చు. ఇటీవల కాలంలో దళితబంధు, బీసీ రుణాల మంజూరు విషయంలోనూ ఆ ఇన్‌చార్జిలు చెప్పిందే వేదంగా మారింది.ఒక్కో ఇన్‌చార్జికి నాలుగైదు యూనిట్లను వారికి నచ్చినవారికి మంజూరు చేసేలా బాధ్యత అప్పగించారు. దీంతో ఇన్‌చార్జిలకు గిరాకీ పెరిగిపోయింది.తాజాగా గృహలక్ష్మి పథకం అమలు విషయంలోనూ ఆ ఇన్‌చార్జిలకు బాధ్యత అప్పగించారు. క్షేత్రస్థాయిలో కనీస పరిశీలన లేకుండా.. వారు అసలు పథకానికి అర్హులా..? కాదా..? అన్న విషయాలతో సంబంధం లేకుండా ఇన్‌చార్జులు పంపిన జాబితానే ఎమ్మెల్యేలు ఫైనల్ చేస్తుండడం కొసమెరుపు.

బీఆర్ఎస్ కార్యకర్తలే అర్హులా..?

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి కేవలం బీఆర్ఎస్ కార్యకర్తలకే ఫస్ట్ ప్రయారిటీ ఇస్తుండడం వివాదాలకు కారణమవుతోంది. బీఆర్ఎస్‌లో లేని వారు, ఏ రాజకీయ పార్టీతో సంబంధంలేని వారికి సంక్షేమ పథకాలు వర్తించవా..?. కనీసం పైరవీ చేసుకోలేని పేద, మధ్య తరగతి కుటుంబాల పరిస్థితి ఏంటి..? బీఆర్ఎస్‌లో కొనసాగడమే పథకాల వర్తింపునకు అర్హతనా..? అంటూ ప్రజలు విమర్శిస్తున్నారు.దళిత బంధు, బీసీ రుణాల్లో ఎలాగూ బీఆర్ఎస్ కార్యకర్తలే కట్టబెట్టారు. కనీసం గృహలక్ష్మి పథకం విషయంలోనైనా నిజమైన అర్హులకు లబ్ది చేకూరుతుందా..? అన్నది వేచిచూడాల్సిందే.



నాగరికతను నేర్పింది నేతన్ననే

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ -భూదాన్ పోచంపలి

మనిషిజీవనానికి నాగరికతను నేర్పింది నేతన్న అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఐటీశాఖ మంత్రి కేటీఆర్ పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. నేతన్నవిగ్రహావిష్కరణ చేశారు. అనంతరం బాలాజీ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన సభలో జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ నాటి ప్రభుత్వాలపాలనలో రైతులు, చేనేతకార్మికులు దుర్భరమైన పరిస్థితిని అనుభవించారన్నారు. నేటి తెలంగాణ పాలనలో ఆ దుస్థితిని రూపుమాపేందుకు అనేక సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ అందించారని తెలిపారు. చేనేత వృత్తినే నమ్ముకున్న నేతన్నలను కార్మికులు అనొద్దని చేనేత కళాకారులని సంబోధించాలని అని సీఎం కేసీఆర్ నేతలను కొనియాడని గుర్తు చేశారు. చేనేతకు చేనేత మిత్ర, చేనేత బీమా లాంటి నేతన్నలకు నెలకు రూ.3000 చొప్పున ఖాతాలో నేరుగా పడేటట్లుఅనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చారన్నారన్నారు. నేతన్న అనుకోకుండా కాలం చేస్తే చేనేత భీమా కింద ఐదు లక్షల రూపాయలను వారంలోపు నేరుగా బాధ్యత కుటుంబానికి వారి అకౌంట్లో జమ కావడం జరుగుతుందన్నారు. ఇక్కత్ కు మంచి బ్రాండ్ తీసుకురావడమే కాకుండా పేటెంట్ హక్కులు లభించే విధంగా కేంద్రం ద్వారా గుర్తింపు తీసుకొచ్చిన ఘనత కేసిఆర్ కే దక్కిందన్నారు. ఈ డిజైన్ ను కాపీ కొడితే చట్టరీత్యా నేరమన్నారు. బతుకుదెరువు కోసం భీమండి ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లేవారని తెలంగాణ ప్రభుత్వంలో మళ్లీ తిరిగి వచ్చి మగ్గం పట్టారని సొసైటీలను బలంగా తయారు చేసుకోవాలన్నారు .

చేనేత రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న మోదీ : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

నేతన్నలను బతికించడానికి సీఎం అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలోనే చేనేత ఆకలి చావులు మొదలయ్యాయని చేనేత రంగాన్ని పూర్తిగా తొలగించి టెక్స్టైల్ రంగం మీద ప్రజలు ఆధారపడేటట్లు చేయడమే లక్ష్యంగా ప్రధాని మోడీ పనిచేస్తున్నారని విమర్శించారు. నేతన్నలను కాపాడుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుదన్నారు.. పోచంపల్లి అభివృద్ధి చేసేందుకు మరిన్ని నిధులు తీసుకొచ్చి సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. బడుగు బలహీన వర్గాల అండగా నిలుస్తున్న సీఎం కేసీఆర్ కు రాబోయే రోజుల్లో అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగులప్రభాకర్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి జెడ్పిటిసి కోట పుష్పలత వైస్ ఎంపీపీ పాక వెంకటేశం మున్సిపల్ వైస్ చైర్మెన్ లింగస్వామి, తడక రమేష్, పీఏసీఎస్ చైర్మెన్ కందాల భూపాల్ రెడ్డి లింగం యాదవ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి కందాల రఘుమారెడ్డి, సీత వెంకటేశం గునిగంటి మల్లేశం, అంకం మురళి, చిలువేరు బాల నరసింహ , కౌన్సిలర్లు ఆయా గ్రామాల సర్పంచులు ,మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తహసీల్దార్ మీరాబాయి, ఎంపీడీవో బాల శంకర్ ,ఆర్ ఐ వెంకట్ రెడ్డి వివిధ శాఖల అధికారులుపాల్గొన్నారు

జిల్లావ్యాప్త సమస్యలను పరిష్కారం కోసం..

అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్



నవతెలంగాణ-చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లావ్యాప్తంగా అనేక సమస్యలు ఉన్నాయని, పరిష్కారం చేసేందుకు నూతనంగా వచ్చిన జిల్లా కలెక్టర్ అఖిలపక్ష పార్టీల నాయకులను పిలిచి సమావేశం ఏర్పాటుచేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. శనివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో చీరిక సంజీవరెడ్డి అధ్యక్షతన మండల కార్యదర్శివర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా రైతాంగ, భూ సమస్యలు, విద్య, వైద్యం, ఉపాధి అనేక రంగాల్లో సమస్యలు ఉన్నాయని, గ్రామాల్లో స్థానికంగా సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారం కోసం జిల్లాకు నూతనంగా వచ్చిన జిల్లా కలెక్టర్ అఖిలపక్ష పార్టీల నాయకులతో సమావేశం జరిపి, జిల్లావ్యాప్త సమస్యల పరిష్కారానికి రూపకల్పన చేయాలని కోరారు. జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం స్థానిక అధికారులకు అనేకమార్లు వినతిపత్రాలు ఇచ్చినా పరిష్కారమయ్యే దిశగా వెళ్లలేని ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే ప్రజా సమస్యల పరిష్కారం కోసం అఖిలపక్ష పార్టీల సమావేశం ఏర్పాటుచేసి జిల్లావ్యాప్తంగా ఉన్న సమస్యల పరిష్కారానికి అధికారులు కృషిచేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండలకార్యదర్శి గంగదేవి సైదులు, జిల్లాకమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, గడ్డం వెంకటేశ్, మండలకార్యదర్శివర్గ సభ్యులు తడక మోహన్, బొజ్జ బాలయ్య పాల్గొన్నారు.

ప్రజా చైతన్యంలో ప్రజానాట్యమండలి

- 80 వ వార్షికోత్సవాన్ని జయప్రదం చేయాలి
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట నరసింహ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ప్రజల సమస్యలపై పాట, ఆట ద్వారా ప్రజానాట్యమండలి ప్రజల చైతన్యమే ధ్యేయంగా పని చేస్తుందని ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట నరసింహ అన్నారు. ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం శనివారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమురయ్య భవనంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో కట్ట నరసింహ హాజరై మాట్లాడారు. నాటి చదువు వెలుగు సాక్షరతా ఉద్యమం మొదలుకొని నేటి మూఢనమ్మకాలు, నీరు, పారిశుధ్యం, ఎయిడ్స్ పై అనేక రకాల కళారూపాలున్న పాటలను తయారుచేసి ప్రజల చైతన్యం చేశారని పేర్కొన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాల వ్యాప్తంగా 5 వేల మంది కళాకారులకు శిక్షణ శిబిరాలు పెట్టి కళాకారుల తయారుచేసిందని, ప్రజానాట్యమండలి కలల కోసం కాదు ప్రజల కోసం, ప్రజల చైతన్యం కోసమని చెప్పారు. పల్లె సుద్దులు, ఒగ్గు కథ, డోలు డప్పు, వివిధ కళారూపాలు తయారు చేసింది, ఒక సంస్కృతిక ఉద్యమాన్ని నడిపింది ప్రజానాట్యమండలి అని కొనియాడారు. ప్రజానాట్యమండలి 80 వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించబోతున్నట్టు దానికి కళాకారులు, కళాభిమానులు, మేధావులు, ప్రజలు, రైతులు, కార్మికులు, అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ అమరుల యాదిలో ప్రజానాట్యమండలి ఆగస్టు 15న జెండాల దగ్గర సంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నిర్వహించనున్నట్లు తెలిపారు. సంస్కృతిక కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, కార్యదర్శి వర్గ సభ్యులు ఆమనగంటి ఐలయ్య, వరికుప్పల ముత్యాలు, పల్లె ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు మేడి అంజమ్మ, దుబ్బగిరి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఆహార సలహా సంఘం అడ్రస్ ఎక్కడ?

- ధరల పెరుగుదలకు పడని కళ్లెం
- పట్టించుకోని అధికారులు
- 9 ఏండ్లుగా ఒక్క సమావేశమూ నిర్వహించలే

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఆహార సలహా సంఘాలు పనిచేయకపోవడంతో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్యుడికి అందుబాటులో లేకుండాపోయాయి. దీంతో పేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ప్రతి మూడు నెలలకోసారి జిల్లా స్థాయిలో ఆహార సలహా సంఘాల సమావేశాలు నిర్వహించాల్సి ఉండగా ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు ఆదిశగా పనిచేయడం లేదు.ఫలితంగా నిత్యావసర వస్తువుల దారులను వ్యాపారులు బ్లాక్‌మార్కెట్‌లో అధిక ధరలకు అమ్ముకోవడం ధరలను విపరీతంగా తాత్కాలికంగా పెంచి లాభాలు పొందడం జరుగుతుంది.ధరల నియంత్రణే ధ్యేయంగా పనిచేయాల్సిన ఆహార సలహా సంఘాలు అడ్రస్సుఎక్కడ కనిపించడం లేదు.9ఏండ్లుగా ఒక్క సమావేశం నిర్వహించిన దాఖలాలు లేవు.అధికారులు ధరల నియంత్రణకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో పాటు కల్తీ వస్తువుల సరఫరా కూడా పెరుగుతుంది.దీంతో ప్రజల ఆరోగ్యం దెబ్బతిని వింత వింత జబ్బులతో వైద్యశాలను చుట్టూ తిరుగుతూ రూ.లక్షలు ఖర్చు చేయాల్సిన దుస్థితి దాపురించింది.

సలహా సంఘాల ఏర్పాటు ఇలా..

జిల్లాస్థాయిలో ఆహారసలహా సంఘానికి చైర్మెన్‌గా కలెక్టర్,కోచైర్మెన్‌గా జెడ్పీ చైర్మెన్,వైస్‌చైర్మెన్‌గా జాయింట్ కలెక్టర్, పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారులు కన్వీనర్లుగా ఉంటారు.జిల్లాకు చెందిన పార్లమెంట్ సభ్యులు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ఆహార సలహా సంఘాల సభ్యులుగా వ్యవహరిస్తారు.జిల్లా పరిషత్ నుంచి ఆరుగురు సభ్యులు, వినియోగదారుల సలహా సంఘం నుంచి ఐదుగురు సభ్యులు,మహిళా సహాయక సంఘాల నుంచి ముగ్గురు, రైతు ప్రతినిధులు ఇద్దరూ,పత్రికా ప్రతినిధులు ఇద్దరు చొప్పున సంబంధిత అధికారులు సభ్యులుగా ఆహార సలహా సంఘం పనిచేస్తుంది.మండలంలో మండల పరిషత్ అధ్యక్షులు గ్రామాల్లో సర్పంచులు అధ్యక్షులుగా ఈ సంఘాలన ు ఏర్పాటు చేస్తారు.తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి 9ఏండ్లవుతున్నటికీ నేటికీ



ఆ హా ం సలహాసంఘాలను ఏర్పాటు చేయలేదు.ఒక్క సమావేశం కూడా నిర్వహించకపోవడం వల్ల ధరల అదుపుపై ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో తెలుస్తుంది.ప్రభుత్వాలు కేవలం ఎన్నికల అప్పుడు మాత్రమే ఆచరణకు నోచుకోలేని హామీలను ఇస్తూ నిత్యావసర వస్తువుల ధరలను తగ్గిస్తామని ప్రజలను మభ్యపెడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ సంగతే మర్చిపోవటం పరిపాటిగా మారింది.దీంతో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయి. హద్దు అదుపూ లేకుండా ఈ ధరలు పెరిగి సామాన్యులకు భారంగా మారుతున్నాయి.

సంఘం చేయాల్సిన పనులు

జిల్లా ఆహార సలహాసంఘం ప్రతి మూడు నెలలకోసారి సమావేశమై ప్రజా పంపిణీ వ్యవస్థ పనితీరును డీలర్ల పనితీరును జిల్లాలో ఆహార కల్తీ వస్తువుల ధరలు కూరగాయల విక్రయాలు తూనికల కొలతల్లో మోసాలు మరియు వినియోగదారులు అనునిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను సమీక్షించాల్సి ఉంది.సభ్యులు చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకొని వారి సూచనల మేరకు అమలు చేయాలి.కల్తీలను నివారించేందుకు అధిక ధరలను అదుపు చేసేందుకు మోసాలను అరికట్టేందుకు చర్యలు చేపట్టే విధంగా సంఘం చైర్మెన్,వైస్‌చైర్మెన్ కన్వీనర్లుగా ఉండి సంబంధిత శాఖలను ఆదేశించాలి జిల్లా మండల స్థాయిలో ప్రస్తుతం ఆహార సలహా సంఘాల ఏర్పాటు లేదు.ఫలితంగా ధరలకు అదుపు లేకుండా పోతుంది.ధరల పెరుగుదల అవినీతి మోసాలు నరికట్టే వారే లేకుండా పోయారు ఆహారంలో జరిగే కల్తీని నివారించేందుకు, ఆహార కల్తీ నిరోధక శాఖ తోనికల్లో మోసాలు అరికట్టేందుకు, పౌరసరఫరాల శాఖ మంచినీటి శాఖ గ్రామపంచాయతీ మున్సిపాలిటీ కూరగాయల ధరలు అదుపు చేసేందుకు మార్కెటింగ్ శాఖ మందుల నకిలీ నివారణను అరికట్టేందుకు, ఔషధ తనిఖీ శాఖలు ఉన్నా అవి పని చేయకపోవడం వల్ల వాటి లక్ష్యం నెరవేరడం లేదు.ఫలితంగా అక్రమార్కులకు అడ్డు అదుపూ లేకుండాపోయింది.అక్రమ కల్తీ వ్యాపారం చేస్తూ రూ.లక్షలు గడుస్తున్న వ్యాపారులు నామమాత్రంగా ఎప్పుడైనా తనిఖీలకు వస్తే వచ్చిన అధికారులకు ముడుపులు సమర్పించుకుంటూ తమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా నిర్వహించుకుంటున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఆహార సలహా సంఘాల పై దృష్టి సారించి సలహా సంఘాలను తిరిగి పునరుద్ధరించి నిబంధన ప్రకారం ప్రతి మూడు నెలలకోసారి ఒకసారి సలహా సంఘాల సమావేశాన్ని ఏర్పాటు చేసి మోసాలు కల్తీలు లేకుండా ధరలు అదుపులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి.

పర్యావరణ అనుమతి సాధించడం చిత్తశుద్ధికి నిదర్శనం

- జిల్లా ప్రజల తరపున సీఎంకు ధన్యవాదాలు
- శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతి సాధించడం ప్రభుత్వ చిత్త శుద్ధికి నిదర్శనమని, ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజల తరుపున సీఎం కేసీఆర్‌కి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా గుత్తా మాట్లాడారు. పాలమూరు క్లియరెన్స్‌తో డిండి ఎత్తిపోతల పథకానికి లైన్ క్లియర్ అయినట్లేనని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులోని మొత్తం రెండు టీఎంసీల్లో అర టీఎంసీ నీరు డిండి ఎత్తిపోతలకు తరలిస్తారని పేర్కొన్నారు. డిండి ద్వారా నల్లగొండ జిల్లాలో 3.61లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని, నార్లాపూర్ నుంచి ఎదుళ్ల అక్కడి నుంచి డిండికి గ్రావిటీ ద్వారా నీరు తేవాలని తొలి ప్రతిపాదన ఉందని తెలిపారు. ఇటీవల పట్టెం నుంచి ఎత్తిపోతల ద్వారా తేవాలానే రెండో ప్రతిపాదన కూడా తెరపైకి వచ్చిందన్నారు. ఈ రెండింట్లో ఏదో ఒక ప్రతిపాదన ద్వారా డిండికి నీళ్ల రావడం ఖాయమని పేర్కొన్నారు. కల్వకుర్తి లిఫ్ట్ పథకం రీ జనరేటర్ వాటర్ ద్వారా గత మూడు, నాలుగు ఏండ్లగా డిండి రిజర్వాయర్‌కి వరద వచ్చి అలుగు పోస్తుందని, దీనితో డిండి కింద ఆయకట్టుకు సాగునీరు పుష్కలంగా అందుతుందని తెలిపారు. ఈ అలుగు నీటితో నక్కలగండి నీ నింపవచ్చుని, నక్కలగండి 98 శాతం పూర్తి అయింది. గేట్లు బిగిస్తే నీరు నిల్వ ఉంటుందన్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగమర్గం పూర్తి కావడానికి టెక్నికల్‌గా చాలా సమస్యలు ఎదురవుతున్నాయని, ఆలోపు నక్కలగండికి డిండి రిజర్వాయర్ నుంచి నీటిని మళ్లించవచ్చని పేర్కొన్నారు. డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఇప్పటికే గొట్టిముక్కల 98 శాతం, కిష్టారాంపల్లి, చర్లగూడెం 70 శాతం పూర్తి అయ్యాయి. వీటిని కూడా సహజ వరద ద్వారా కొంత నీటిని నింపవచ్చన్నారు. పర్యావరణ అనుమతుల నేపథ్యంలో ఈ పనులు కూడా మరింత వేగంగా పూర్తి అయ్యే అవకాశం ఉందన్నారు. కృష్ణా, గోదావరి నీటి వాటాలు తేల్చడంలో కేంద్రం నిర్లక్ష్యం చేస్తుంది. దీని వాళ్ల తెలంగాణ కు 9 ఏండ్లుగా తీవ్రంగా నష్టం ఏర్పడుతుందన్నారు.



సేకరించిన విరాళాలు అందజేత

నవతెలంగాణ-నాంపల్లి

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలకు నీట మునిగి నష్టపోయిన బాధిత కుటుంబాల కోసం సీపీఐ(ఎం) నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సేకరించిన విరాళాలను శనివారం జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, బండ శ్రీశైలం, మునుగోడు మండల సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై వివక్షను విడాలి

నవతెలంగాణ-దేవరకొండ

సమాజంలో మహిళలపై జరుగుతున్న వివక్షను విడనాడాలని మైనంపల్లి ఎంపీటీసీ కొర్ర గౌతమి-రాంసింగ్ నాయక్ అన్నారు. శనివారం దేవరకొండ మండలం శక్రుతండా గ్రామం బండ మీద తండాలో సిడబ్ల్యూఎస్, గ్రామ్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో స్థానిక సర్పంచ్ ముత్యాలి-సీత్య నాయక్, గ్రామ్య సంస్థ సుమలత, రాము, ఉజ్వల, వార్డు సభ్యులు చిన్న తదితరులు పాల్గొన్నారు.

మల్లమ్మకు నివాళులు



నవతెలంగాణ-చిట్యాల

సీపీఐ(ఎం) సానుభూతిపరాలు బచ్చనబోయిన మల్లమ్మ (73) అకాల మరణం పట్ల సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ సంతాపం వ్యక్తం చేశారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన మల్లమ్మ మృతదేహానికి శనివారం ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి బూరుగు శ్రీను, నాయకులు బూరుగు విజయకుమార్, చింతపల్లి క్రిష్ణయ్య, కొంపెల్లి రమేష్, సిరిపంగి యాదయ్య, గుత్తా లక్ష్మీనరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హరిత హారంపై నిర్లక్ష్యం వద్దు

- లక్ష్యంలో వెనుక బడిన ఎంపీడీఓ, ఏపీఓలకు షోకాజ్ నోటీస్‌లు
- డెంగ్యూ నివారణ చర్యలు తీసుకోవాలి
- ఎంఎస్ఓ, ఎంపీడీఓ,ఎంపీఓలతో వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ కర్ణన్



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణకు హరితహరం కార్యక్రమంపై నిర్లక్ష్యం వహించవద్దని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్‌తో కలిసి నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓ, ఏపీఓ, ఈజీఎస్ సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తెలంగాణకు హరిత హరం, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు, డెంగ్యూ నివారణ చర్యలు, స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా ఒక రోజు మొక్కలు నాటే కార్యక్రమం తదితర అంశాలపై సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణకు హరిత హరం కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, మండలంలో ఎంపీడీఓలు గ్రామీణాభి వృద్ధి శాఖ లక్ష్యం, ఇతర శాఖలతో సమన్వయం చేసుకోని మండల లక్ష్యం పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మండలంల వారీగా తెలంగాణకు హరిత హరం లక్ష్యం, సాధించిన ప్రగతి సమీక్ష చేస్తూ లక్ష్య సాధనలో వెనుక బడిన నేరేడు గోమ్ము, నార్కట్‌పల్లి, అనుముల, నకిరేకల్, పెద్దవూర, త్రిపురారం, నల్లగొండ మండలంల ఎంపీడీఓలు, ఏపీఓలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జెడ్పీ సీఈఓ, డీఆర్డీఓలను ఆదేశించారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాలు సందర్భంగా నిర్దేశించిన తేదిలో రాష్ట్రంలో ఒక రోజు ఒక కోటి మొక్కలు నాటడంలో భాగంగా జిల్లాలో నిర్ణయించిన 8 లక్షల 50 వేల మొక్కలు నాటుటకు లక్ష్యం కాగా ఎస్టిమేట్స్ పూర్తి అయినట్లు, రెండు రోజుల్లో మొక్కలు నాటుటకు మండలం వారీగా గుంతలు తవ్వడం పూర్తి చేయాలని ఆదేశించారు. తెలంగాణ క్రీడా ప్రాంగణం ల ఏర్పాటు లో ఆశించిన ప్రగతి లేదని, ప్రతి జీపీలో నూరు శాతం పనులు పూర్తి చేయాలని, హ్యాబిటేషన్ లలో కనీసం 50 శాతం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డెంగ్యూ కేసులు ప్రబలే అవకాశం వుందని,డెంగ్యూ కేసు నమోదు అయిన ఇంటి పరిసర ప్రాంతాలలో ఉన్న 100 గృహాల వరకు దోమల లార్వా నివారణకు స్ప్రేయింగ్,నీరు నిలవ లేకుండా చూడాలని, ఫాగింగ్ స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ పాటించాలని ఎంపీడీఓలు, ఎంపీఓలను ఆదేశించారు. మండలాల్లో, గ్రామాలల్లోని తదితర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ తెలంగాణకు హరిత హరం కార్యక్రమంలో జిల్లాకు 65 లక్షల51 వేల మొక్కలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 61 శాతం 40 లక్షల మొక్కలు నాటినట్లు, రాష్ట్ర సరాసరి 63 శాతం కంటే తక్కువ ఉందన్నారు. తెలంగాణకు హరిత హరం లక్ష్యంలో వెనుక బడిన మండలంలలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. జీపీ వారీగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి వచ్చే పది రోజుల్లో మండల లక్ష్యం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జెడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డి, డీఆర్డీఓ కాళిందిని, డీపీఓ విష్ణు వర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


47 మందికి కారుణ్య నియామక ఉత్తర్వులు

ప్రభుత్వ శాఖలలో పనిచేస్తూ సర్వీస్‌లో ఉండగా మరణించిన ప్రభుత్వ ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాల కింద శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్, అదనపు కలెక్టర్(రెవెన్యూ) జె.శ్రీనివాస్‌లు కౌన్సిలింగ్ నిర్వహించారు. మొత్తం 51 మందిని పిలవగా 47 మంది హాజరు కాగా 43 మందికి జూనియర్ అసిస్టెంట్‌లుగా, నలుగురిని ఆఫీస్ సబార్డినెట్‌లుగా వివిధ ప్రభుత్వ శాఖలలో రోస్టర్ ప్రకారం నియామకం చేసి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్ కృష్ణ మూర్తి, కలెక్టర్ కార్యాలయం ఏఓ మోతీ లాల్ పాల్గొన్నారు.

సందిగ్ధంలో ఖరీఫ్ సాగు..?

- ఇప్పటికీ దుక్కి దున్నని భూములు
- కీలక సమయంలో ముఖం చాటేసిన వర్షాలు
- ఎండిపోతున్న చెరువులు, చెక్‌డ్యామ్లు
- పది రోజుల నుంచి వేసవిని తలపించేలా ఎండలు
- ఆగస్టు రెండో వారం వచ్చినా ఊపందుకోని వరినాట్లు
- డెడ్ స్టోరేజీకి అడుగు దూరంలో సాగర్ ప్రాజెక్టు

నవతెలంగాణ -పెద్దవూర



అన్నదాతలతో వర్షాలు దోబూచులాడుతున్నాయి. జూన్‌లో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు ఆందోళన కలిగించాయి. జులైలో కురిసిన కొద్దిపాటి వర్షాలతో ఖరీఫ్ సాగుపై ఆశలు చిగురించాయి. మళ్లీ ఈ నెలలో వర్షాలు మొహం చాటేయడమే కాకుండా వేసవిని తలపించేలా ఎండలు మండిపోతుండడంతో వరినారుతోపాటు రైతుల ఆశలు కూడా ఎండిపోతున్నాయి. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను చూస్తుంటే ఈ ఏడాది ఖరీఫ్ సాగు సందిగ్ధంలో పడింది. అన్నదాతలకు కాలం కలిసివచ్చేలా కనిపించడం లేదు.సాగర్ రిజర్వాయర్ కు ఇంతవరకు నీటి చుక్క లేదు. చెరువులు, చెక్ డ్యాం ల ఎండిపోయి వాటి కింద వరి సాగు కష్టమేనని రైతులు అంటున్నారు. ఆగస్టు రెండో వారం వచ్చినా.. చాలాచోట్ల చెరువుల్లో కనీసస్థాయిలో కూడా నీరు చేరలేదు. దీంతో వరినాట్లు మొదలుకాలేదు. పొలాలను దమ్ము చేయడానికి నీరు అందుబాటులో లేదు. దీంతో ఇప్పటికే కనీసం దుక్కి కూడా దున్నలేదు. ఇక మెట్ట భూముల్లో ఇప్పటికే వేసిన చిరుధాన్యాలు, పత్తి పంటలు వర్షాలు పడక ఎండిపోయే పరిస్థితి నెలకొంది. నియోజకవర్గ రైతులు సాధారణంగా జూలై రెండో వారంలో వరి నాట్లు ప్రారంభిస్తారు. ఆగస్టు మొదటి పక్షంలో ముమ్మరంగా నాట్లు వేస్తుంటారు. నెలాఖరుకు 80 శాతానికిపైగా విస్తీర్ణంలో వరినాట్లు పూర్తవుతాయి. కానీ ఈ ఏడాది పరిస్థితి భిన్నంగా వుంది. బోర్లు వున్న భూములు మినహా మిగిలినచోట్ల ఎక్కడా వరినాట్లు వేసిన దాఖలాలు లేవు.నియోజకవర్గం లోని పెద్దవూర లో 21 వేల ఎకరాలలో వరిసాగు చేయాలసి ఉండగా ఇప్పటి వరకు 2000 ఎకారాలు కూడా నాట్లు వేయలేదు. నియోజకవర్గం లో ఎక్కడ చూసిన దున్నిన దుకులే కనిపిస్తున్నాయి. నాగార్జున సాగర్ ప్రాజెక్టు 590 అడుగులుకు గాను 312. టి ఎం సి లకు గాను ప్రస్తుతం 516 అడుగులు 142.6157 టి ఎం సి లుగా డెడ్ స్టోరేజికి ఒక అడుగు దూరంలో ఉంది. కుడి, ఎడమ కాలువలకు నీటివిడుదల లేదు. శ్రీశైలం నుంచి ఒక్క చుక్క కూడ రావడం లేదు. కేవలం ఎస్ ఎల్ బి సి తాగునీటి అవసరాలకు 450 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. ఈ నెలలో వర్షాలు పడితే తప్ప నీటివిడుదల చేయుటకు వీలవుతుంది. ఈ పరిస్థితి ఇలానే ఉంటే తాగునీటి అవసరాలకు, మిషన్ భగీరద కు కూడా నీళ్లు లభించని పరిస్థితి నెలకోంది.

ఎండిపోయిన చెరువులు చెక్ డ్యామ్‌లు

పెద్దవూర మండలం లో 28 చెరువులకుగాను 20 కి పైగా చెరువులు, చెక్ డ్యామ్ లు ఎండిపోయాయి. నియోజకవర్గం లో చెరువులు, కాలువలు, చెక్ డ్యామ్ లు అడగంటు తున్నాయి. దీంతో



ఖరీఫ్ సాగు సంధిగ్ధం లో పడింది.పది రోజుల నుంచి వర్షాలు లేకపోవడం, ఎండ అధికంగా కాస్తుండడంతో పొలాలను దమ్ము చేయడానికి ఎక్కువ నీరు అవసరం అవుతున్నది. దీనివల్ల భూములను నీరు అందని పరిస్థితి నెలకొంది. పొలాన్ని దమ్ము చేసి, త్వరగా నాట్లు వేయకపోతే వరి నారు ముదిరిపోయి పనికిరాకుండా పోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

దయ నీయంగా చెరువుల కింద సాగు

నియోజకవర్గంలో 120 చెరువులు ఉండగా అందులో 100 చెరువులు,చెక్ డ్యాము లు ఎండిపోయాయి. దీంతో ఆనకట్టల కింద వరి సాగు చేసే రైతుల పరిస్థితి మరింత దయనీయంగా వుంది. వర్షాలు సమృద్ధిగా కురవకపోవడంతో చెరువుల్లో కనీస స్థాయిలో కూడా నీరు చేరలేదు. దీంతో కాలువల చెరువులకు నీరు చేరని పరిస్థితి నెలకొంది.సాగర్ ప్రాజెక్టు లోకి వరద వస్తే తప్ప పంట పొలాలకు, ఏ ఎస్ ఆర్ పి డిస్ట్రిబ్యూటరీ కాలువలకు నీటివిడిదల చేస్తారు. దింతో ఈసారి కరువు ప్రమాదం లో రైతులు అల్లాడి పోయే ప్రమాదం నెలకొంది.

చెక్ డ్యామ్‌ల నిర్మాణాలకు నిధులు మంజూరు

- నియోజకవర్గంలో 5చెక్ డ్యామ్‌లకు రూ.18.97కోట్లు

నవతెలంగాణ-దేవరకొండ

చెక్ డ్యామ్‌ల నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ..నియోజకవర్గంలో 5చెక్ డ్యామ్‌లకు రూ.18.97కోట్లు మంజూరు చేసిందన్నారు. దేవరకొండ మండలం శాఖవెల్లిలో చెక్ డ్యామ్ నిర్మాణానికి రూ.542.30లక్షలు, సేరిపల్లి చెక్ డ్యామ్ నిర్మాణానికి రూ .217.30 లక్షలు, మైనంపల్లి చెక్ డ్యామ్ నిర్మాణానికి రూ.464.70 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. కొండమల్లేపల్లి మండలం చెన్నారంలో చెక్ డ్యామ్ నిర్మాణానికి రూ.288.40 లక్షలు, చింతపల్లి మండలం వింజమూర్‌లో చెక్ డ్యామ్ నిర్మాణానికి రూ.384లక్షలు, మంజూరైనట్లు తెలిపారు. త్వరలో పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గం సస్యశ్యామలం చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు.

స్కూల్ స్వీపర్లను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



రాష్ట్రవ్యాప్తంగా జిల్లా పరిషత్, మండల పరిషత్ స్కూల్‌లలో గత 50 సంవత్సరాలుగా పనిచేస్తున్న స్కూల్ స్వీపర్లను పర్మినెంట్ చేయకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి సరికాదని హమాలి ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలె సత్యనారాయణ అన్నారు. శనివారం నల్లగొండ జిల్లా పరిషత్ ముందు తెలంగాణ రాష్ట్ర జిల్లా మండల పరిషత్ స్కూల్ స్వీపర్ల సంఘం ఆధ్వర్యంలో 50వ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నయి. అందులో భాగంగా పర్మినెంట్ చేయకపోతే మాకు ఉరే గతి అంటూ ఉరేసుకుంటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వీపర్లను పర్మినెంట్ చేసి ఖాళీ పోస్టులు భర్తీ చేసే వరకు ఇతర సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటాలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మండల పరిషత్, జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలల స్వీపర్ల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు పనస నరసింహగౌడ్, ఉపాధ్యక్షులు ఎండీ.సత్తార్, పీ. ఎల్లయ్య ప్రధాన కార్యదర్శి ఎండీ. అనీఫ్, కే.యాదగిరి, మహిళా అధ్యక్షురాలు పూలమ్మ, ఎం.నాగయ్య, లింగయ్య, ఎం.దేవి, కోటయ్య వెంకటనారాయణ, ఎస్.స్వామి, చెన్న కృష్ణయ్య నాగయ్య, కృష్ణవేణి, సోమలింగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

- ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



సీపీఎస్‌ను రద్దు చేసి పీఆర్సీ కమిటీ వేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో తలపెట్టిన దశలవారీ పోరాటాలలో భాగంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో యూఎస్‌పీసీ నల్లగొండ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం గడియారం సెంటర్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూఎస్‌పీసీ రాష్ట్ర నాయకులు ఎం.రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యం వీడి, సత్వరమే అన్ని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూఎస్‌పీసీ నల్లగొండ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశం, పీ.వెంకులు, కే.రత్నయ్య, ఖుర్షీద్ మీయా, ఏడుకొండలు, గఫూర్, తయ్యాబ్, వెంకటేశ్వర్లు, నర్రా శేఖర్‌రెడ్డి, బీ.అరుణ, గేర నర్సింహ, సీహెచ్.అరుణ, ఎండీ.షహీద్, రమాదేవి, ఎం.మురళయ్య, టీ.నర్సింహమూర్తి, ఎరనాగుల సైదులు, రాగి రాకేష్, వివిధ మండలాల బాధ్యులు, నాయకులు పాల్గొన్నారు.

పలు వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నార్కట్‌పల్లి పట్టణంలోని పలు వార్డులలో శనివారం మార్నింగ్ వాక్‌లో భాగంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పర్యటించారు. పట్టణంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను పరిశీలించి, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గడప గడపకు వెళ్లి ప్రజలను ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా పిల్లలు, వృద్ధులతో మాట్లాడి వారి చదువులను, ఆరోగ్య పరిస్థితులను వార్డులలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వృద్దులకు పెన్షన్ అందుతుందా..? లేదా. ..? అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.

గాలి మణెమ్మకు ఆర్థిక సాయం

పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన గాలి మణెమ్మ అనారోగ్యంతో బాధపడుతుంటే ఆమెకు రూ. 5 వేల ఆర్థిక సాయం చేశారు. 7వ వార్డు సభ్యులు చాంద్ పాషా సోదరుడు అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సంగతి తెలుసుకొని వారిని పరామర్శించారు. ప్రతి ఒక్కరు పార్టీలకతీతంగా బీఆర్ఎస్‌కు మద్దతు పలకాలని వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు.

శిక్షల శాతం పెరిగేలా పని చేయాలి

- ఎస్పీ అపూర్వరావు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



కోర్టు కేసులలో శిక్షల శాతాన్ని పెంచడంతో పాటు, తప్పు చేసిన నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని జిల్లా ఎస్పీ కే.అపూర్వరావు అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కోర్టు డ్యూటీ ఆఫీసర్ల శిక్షణా కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కేసుల్లో శిక్షల అమలు, పెండింగ్ కేసుల పరిష్కారానికి సంబంధించి పలువురు కోర్టు కానిస్టేబుళ్లను అడిగి కేసుల పురోగతిపై సూచనలు చేశారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు, వారెంట్స్, సమన్‌లు తదితర అంశాలను సమీక్షించారు. జూలై మాసం నుండి ఇప్పటి వరకు గౌరవ న్యాయ స్థానం వివిధ కేసులలో 16 మంది నిందితులకు జైలు శిక్ష, జరిమానా విధించిందని, గరిష్ఠంగా 10 సంత్సరాలు, 7 సంత్సరాలు, 3 సంత్సరకాలంగా శిక్ష విధించినట్టు తెలిపారు. అనంతరం న్యాయ సలహాలదారులు ఏపీపీలు గోపాల కృష్ణ, వెంకట్రామణరెడ్డి, సీడీఓఎస్ కి కోర్టులో కేసు ట్రయల్స్‌లలో ఉన్నప్పుడు నిందితులకు ఏ విధంగా శిక్ష పడాలి, సాక్షులను ఏ విధంగా హాజరు పరచాలి, కేసుకు సంబంధించిన వారెంట్స్, సమన్స్ ఎలా అందజేయాలి అనే తదితర అంశాల పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసి ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందిని ఎస్పీ అభిందినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కేఆర్‌కే.ప్రసాద రావు, నల్లగొండ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, దేవరకొండ డీఎస్పీ గిరిబాబు, డీసీఆర్బీ డీఎస్పీ సైదానాయక్, సిఐలు, ఎస్ఐలు, కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

'వీఓఏలకు ఇచ్చిన హామీల అమలు చేయాలి'

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ఐకేపీ వీఓఏలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం 44 రోజులు సమ్మె చేసిన సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షులు రాజ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం (సీఐటీయూ) జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు కే. శరత్ కుమార్ అధ్యక్షతన స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండు టెండల్లో తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం 44 రోజులుగా సమ్మె చేస్తున్న వీఓఏలను ప్రభుత్వం చర్చలకు పిలిచి మాకు కొంత టైం ఇవ్వండి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమ్మె విరమించి 3 నెలలు గడిచిన ఏ ఒక్క సమస్య పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కావాలని నిర్లక్ష్యం చేస్తే మళ్లీ పోరాటం తప్పదని హెచ్చరించారు. జిల్లా గౌరవ అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జీవో నెంబర్ 58 ప్రకారం ఐకేపీ వీవోఏ ఉద్యోగులు పనిచేయాల్సి ఉండగా ఏపిఎం, సీసీలు తమ లాగిన్లలో ఆన్‌లైన్ పనులు చేయాలని వీవోఏలను మానసికంగా వేధించడం ఏం న్యాయమని ప్రశ్నించారు. వివో ఎల్ పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏపీఎంలు, సీసీలు వివోఏలను వేధించడం ఆపకపోతే తగిన ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుముల దుర్గయ్య, జిల్లా నాయకులు వై. పాపయ్య, కల్లూరి రేణుక, సులోచన, జీ.సువర్ణ, ఎం.అహల్య, లక్ష్మీ, సుమీల, నాగమణి, పద్మ, కోటిరెడ్డి, సుమలత, లలిత, రాణి తదితరులు పాల్గొన్నారు.

గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి

- కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లకు సొంత పక్కా భవనాలు నిర్మించాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నార్కట్‌పల్లి మండలంలోని గురుకుల పాఠశాల, ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల సమస్యలపై శనివారం ఆయన కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు దండు రవితో కలిసి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కండ్ల కలతలతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థినీ,విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. సంబంధిత అధికారులు ఆయా హాస్టల్స్ ను ,గురుకుల పాఠశాలలను సందర్శించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నగేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రమ, ఉపాధ్యాయనీలు ,పేరెంట్స్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విలేకర్లపై రాళ్లతో దాడి

- పోలీసులకు ఫిర్యాదు
- దాడికి పాల్పడ్డ వారిని శిక్షించాలని రాస్తారోకో

నవతెలంగాణ-వేములపల్లి



మండల విలేకరులపై యాదవులు దాడి చేసిన సంఘటన మండలంలోని బుగ్గబాయ్‌గూడెం శివారులో శనివారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ఇండ్ల స్థలాలు కేటాయించాలని మండల విలేకరులు తహసిల్దార్‌కి ఇటీవల ఆర్జి పెట్టుకున్నారు. దీంతో స్థానిక తహసిల్దార్ మండలం పరిధిలోని బుగ్గబాయ్ గూడెం గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 652 లో ఉన్న ప్రభుత్వ స్థలంలో రాళ్లతో కూడిన గుట్టను విలేకరులకు కేటాయిస్తున్నట్లు ప్రొసీడింగ్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో మండల విలేకరులు తహసిల్దార్ చూపిన ప్రభుత్వ స్థలాన్ని గత మూడు రోజులుగా బాగు చేస్తున్నారు. ఈ క్రమంలో శనివారం ఉదయం 8 గంటల సమయంలో ముగ్గురు విలేకరులు స్థలం వద్ద జేసీబీ, టిప్పర్లతో పనులు చేపిస్తున్నారు. వివిధ గ్రామాల నుండి 50 మంది యాదవులు అక్కడికి చేరుకొని ఈ స్థలం యాదవులది అని ముగ్గురు విలేకరులపై రాళ్లతో దాడి చేసి వారిష్టానుసారంగా కులం పేరుతో మాదిగ నా కొడుకుల్లారా అంటూ దూషించారు. రాళ్లతో దాడి చేసి కులం పేరుతో దూషించడమే కాకుండా సుమారుగా కిలోమీటర్ మేరకు వెంబడించారు. దీంతో భయంభ్రాంతులకు గురైన విలేకరులు మండల పోలీస్ స్టేషన్‌కి చేరుకొని తమ పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

దాడికి పాల్పడిన వారిని శిక్షించాలని రాస్తారోకో

దాడికి పాల్పడ్డ వారిని శిక్షించాలని మండల కేంద్రంలో రహదారి పై నియోజకవర్గ విలేకరుల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు ఎస్కే.ఆయుబ్ మాట్లాడుతూ అధికారులు ఆజ్ఞానుసారమే విలేకరులు తమకు కేటాయించిన భూమిలో నివాస స్థలం కోసం పనిచేస్తున్న విలేకరుల దాడి చేయడం సరైంది కాదన్నారు. ఇలాంటి నెలసరి వేతనం లేకుండా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న విలేకరులపై దాడులు జరగడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ అధికారులు చూపిన ప్రదేశంలోనే విలేకరులు భూమిని చదును చేస్తుండగా వాళ్లపై రాళ్లతో దాడి చేశారన్నారు. ప్రభుత్వం విలేఖలకు ఎలాంటి వివాదాలు లేని స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రిపోర్టర్స్ జయరాజ్, నాజిముద్దిన్, నరేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, మహేష్, వీరయ్య, మనోజ్, రంగ శ్రీను, నాగరాజు, డీ.వెంకటేశ్వర్లు, నాగయ్య, చంటి, హరి, రాము, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణానికి నిధులు మంజూరు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ పరిధిలో ఏడు ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల 12 ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణానికి నిధులు మంజూరు కాగా మరికొన్నిటికి ప్రతిపాదనలు పంపించామన్నారు. తాజాగా ఏడు ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణం కోసం నిధులు మంజూరైనట్లు తెలిపారు. నకిరేకల్ మండలంలో గోరెంకలపల్లి, మంగళపల్లి, నోముల, రామన్నపేట మండలంలోని సిరిపురం, లక్ష్మాపురం, రామన్నపేట, వెల్లంకి గ్రామాల్లో ఏడు ఆరోగ్య ఉప కేంద్రాలకు రూ. 20 లక్షల చొప్పున మొత్తం రూ. 1 కోటి 40 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. టెండర్ల ప్రక్రియ పూర్తవగానే పనులు ప్రారంభిస్తామని చెప్పారు. నిధులు మంజూరుకు సహకరించిన సీఎం కేసీఆర్‌కు, మంజూరు చేసిన వైద్యారోగ్య, ఆర్థిక శాఖా మంత్రి హరీశ్‌రావుకు ధన్యవాదాలు తెలిపారు.

చండూరు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్‌గా రాజకుమారి చంద్రశేఖర్

నవతెలంగాణ-చండూర్



చండూరు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్‌గా తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్‌ని నియమిస్తూ మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి నియామక పత్రం శనివారం అందజేశారు. ఈ సందర్భంగా రాజకుమారి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా మంత్రివర్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే కోసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోడి వెంకన్న, దేవరకొండ రాధిక శ్రీనివాస్, గుంటి వెంకటేశం, కో ఆప్షన్ నెంబర్ రావిరాల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

'రాబోయే కాలం కాంగ్రెస్ దే'

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

కేంద్రంలో, రాష్ట్రంలో రాబోయే కాలం కాంగ్రెస్ దేనని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఊషయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నూతన దిమ్మే నిర్మాణ పనులకు ఆయన శంఖు స్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిగూడ ఉప సర్పంచ్ వడ్డే భూపాల్‌రెడ్డి, వార్డు మెంబర్లు గ్రామ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

కిరణ్‌కుమార్‌రెడ్డికి నివాళులు

పల్లెపాడు గ్రామా మాజీ ఉపసర్పంచ్ కల్మ కొలను రామ్‌రెడ్డి కుమారుడు కిరణ్ కుమార్‌రెడ్డి(20) శనివారం అకాల మరణం చెందడంతో వారి కుటుంబానికి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య ప్రగాఢ సానుభూతి తెలిపి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో అక్కెనపల్లి సర్పంచ్ మాదాసు చంద్రశేఖర్, పల్లెపాడు ఉపసర్పంచ్ శంకర్, మాజీ సర్పంచ్ సత్తమ్మ, ఎల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ భూపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రేషన్ కార్డులు మంజూరు చేయాలి

నవతెలంగాణ-మర్రిగూడ

ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని, రేషన్‌కార్డు లేని మూలంగా నిరుపేద కుటుంబాలు సంక్షేమ పథకాలు నోచుకోలేకపోతున్నాయని, తక్షణమే ప్రభుత్వం పునరాలోచన చేసి రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంలో కూడా లబ్ధిదారులకు రేషన్ కార్డు తప్పనిసరి అని సూచించడంతో ఇల్లు లేని నిరుపేద కుటుంబాలు రేషన్ కార్డు లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఆలోచన చేసి రేషన్‌కార్డు ప్రక్రియ ప్రారంభించాలని కోరారు.

వైద్యశాల భవననిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

నకిరేకల్ : పట్టణంలోని వంద పడకల ప్రభుత్వ ప్రాంతీయ వైద్య శాల నిర్మాణ పనులను శనివారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారు సంస్థను, అధికారులను కోరారు. సాధ్యమైనంత త్వరలో నూతన భవనంలో వైద్య సేవలు ప్రారంభించాలనే లక్ష్యంతో కృషిచేస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. ఆయన వెంట నాయకులు నడికుడి వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

జాతీయ గ్రంథాలయ దినోత్సవం

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని కేఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ బిక్షమయ్య అధ్యక్షతన గ్రంథాలయ దినోత్సవంను శనివారం ఘనంగా నిర్వహించారు. ఎస్ఆర్.రంగనాథన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బిక్షమయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసీ కో ఆర్డినేటర్ ఈ.రామిరెడ్డి, అకాడమిక్ కో ఆర్డినేటర్ టీ.వెంకట రమణ, ఎన్ఎస్‌సీ కేర్ టేకర్, లైబ్రేరియన్ రాచమల్లు శ్రీను, బోధన, భోదనేతర, సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



పీవీ శ్రీనివాస్ మరణం తీరనిలోటు

నవతెలంగాణ-సూర్యాపేట

హార్ట్‌స్ట్రోక్‌తో శనివారం హైదరాబాదులోని ఓప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పీవీ.శ్రీనివాస్ మృతి చెందడం బాధాకరమని, ఆయన మృతి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.శ్రీనివాస్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విద్యార్థిగా ఉద్యమం చేసి డీవైఎఫ్ఐ ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శిగా, పట్టణ, పేదల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా, నవతెలంగాణ సీజీఎంగా, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులుగా బాధ్యతలు నిర్వర్తించారని గుర్తు చేశారు. రాష్ట్రస్థాయి మహాసభలు నిర్వహించిన ప్రతి సందర్భంలో నిర్వహణ డెకరేషన్ అనేక అంశాలలో క్రియేటివిటీగా పని చేశారని గుర్తు చేశారు.ఆయన సతీమణి యూటీఎఫ్ నాయకురాలిగా పని చేస్తున్నారన్నారు.ఆయన మృతి పట్ల సంతాపం తెలిపారు.

సర్వాయి పాపన్న 373వ జయంతిని జయప్రదం చేయండి

నవతెలంగాణ-అనంతగిరి

సర్వాయి పాపన్న 373వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని జైగౌడ సంఘం కోదాడ నియోజకవర్గ కార్యదర్శి మండవ సైదులుగౌడ్ కోరారు.శనివారం పాలారం గ్రామంలో సర్వాయి పాపన్న జయంతి వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బత్తిని రాములుగౌడ్, బెల్లంకొండ వీరయ్య, బెల్లంకొండ లక్ష్మయ్య, ముత్యాల బాబుగౌడ్, అంజిబాబు, మండల కాశీగౌడ్, రాములుగౌడ్, కొండ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక కేంద్రంగా మినీ ట్యాంక్ బండ్

- ఎస్ ఫౌండేషన్ చైర్మెన్ గుంటకండ్ల సునీత జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



పట్టణంలోని సద్దలచెరువు వద్ద నిర్మాణం చేసిన మినీ ట్యాంక్ బండ్ పర్యాటక కేంద్రంగా మారి బోటింగ్‌కు రద్దీ పెరిగిందని మంత్రి సతీమణి,ఎస్ ఫౌండేషన్ చైర్మెన్ గుంటకండ్ల సునీత జగదీశ్‌రెడ్డి అన్నారు.శనివారం స్థానిక 36వ వార్డులో కోలాటం ఆడిన మహిళలకు ఆమె చీరెలు పంపిణీ చేసి మాట్లాడారు. మినీ ట్యాంక్ బండ్ వద్ద రాత్రి పూట పదిగంటలకు కూడ మెడికల్ కాలేజ్ విద్యార్థినులు వాకింగ్‌కు వస్తున్నారని తెలిపారు. పట్టణంలో మహిళలకు రక్షణ పెరిగిందన్నారు.గతంలో రెండుసార్లు మంత్రి జగదీశ్‌రెడ్డిని మహిళలే గెలిపించారన్నారు.ఈసారి కూడా మహిళలు పెద్దఎత్తున బీఆర్‌ఎస్‌కు ఓటేసి మరొకసారి మంత్రి జగదీశ్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాశ్, వార్డు అధ్యక్షులు రాచకొండ కృష్ణ, ఎల్గూరి రామ్మూర్తి, గుడిసె శేఖర్, వార్డు మహిళలు పాల్గొన్నారు.

ఫాతిమా పాఠశాలలో ఘనంగా ఇన్వెస్టర్ సెర్మని

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలకేంద్రంలో మొట్టమొదటిసారిగా ఫాతిమా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు శనివారం ఇన్వెస్టర్ సెర్మని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫాతిమా హైస్కూల్ చైర్మెన్ బాలరాజు, ఎస్సై ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ రేణుక జ్యోతి ప్రజ్వలన చేసి జెండా ఆవిష్కరణ గావించారు.దీనిలో భాగంగా పాఠశాల నుండి హెడ్‌బాయ్, హెడ్ గర్ల్ కలిసి 17 మంది విద్యార్థి కౌన్సిల్‌సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మెన్ బాలరాజు మాట్లాడుతూ పిల్లలు పాఠశాల దశ నుండే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని, భావిభారత పౌరులుగా తయారు కావాలని, పాఠశాల నుండి గొప్ప గొప్ప డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు కావాలని ఆకాంక్షించారు.ఎస్సై ప్రసాద్ మాట్లాడుతూ పిల్లలు మానసికంగా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని, ఒత్తిన్ని తగ్గించుకొని మంచి ఆలోచనలకు బీజం వేయాలని విద్యార్థులకు ఉపదేశించారు.అనంతరం పాఠశాల డైరెక్టర్ బాలరాజు, ప్రిన్సిపాల్ రేణుక,ఏవో ఆంటోనీజోత్స్న, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నృసింహుని నిత్యకల్యాణం

నవతెలంగాణ-మఠంపల్లి

మట్టపల్లి శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి నిత్యకల్యాణం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో దేవాలయ అర్చకులు టి.కృష్ణమాచార్యులు,పద్మనాభాచార్యులు,లక్ష్మీనర్సింహామూర్తి,ఆంజనేయచార్యులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.

సివిల్ సప్లై హమాలీ కార్మికులను నాల్గో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి

నవతెలంగాణ-చివ్వెంల

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ గోదాములల్లో పని చేస్తున్న సివిల్ సప్లై హమాలీ కార్మికులను నాల్గో తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.శనివారం మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోదాంలో పని చేస్తున్న కార్మికుల ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లై గోదాం లో ఎగుమతి, దిగుమతి చేసే హమాలీలు ఏండ్ల తరబడిగా పని చేస్తున్న కానీ గుర్తింపు లేకుండా పోయిందని వాపోయారు.గోదాంలో పని చేస్తున్న హమాలీలకు విశ్రాంతి భవనం లేకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.గోదాంకు ప్రహరీ లేకపోవడంతో రక్షణ లేని పరిస్థితి నెలకొందన్నారు.హమాలీలకు పీఎఫ్,ఈఎస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో హమాలీలు తదితరులు పాల్గొన్నారు.



గృహలక్ష్మి పథకానికి 2287 దరఖాస్తులు

నవతెలంగాణ-చివ్వెంల

గృహలక్ష్మి పథకానికి 2287 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ రంగారావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మండల పరిధిలోని 31 గ్రామ పంచాయతీల నుంచి వచ్చిన దరఖాస్తులన్నింటిని స్వీకరించామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల 20 నుండి అన్ని గ్రామాలలోని దరఖాస్తులను పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు మూడు విడుతలుగా అందిస్తామన్నారు.కులాల వారిగా వచ్చిన దరఖాస్తులు.ఎస్సీ 593, ఎస్టీ1053, బీసీ 529, మైనారిటీ 63, పీహెచ్‌సీ 09, అదర్స్ 36 నుంచి దరఖాస్తు వచ్చాయని తెలిపారు.

సెకండ్ ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలని వినతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

సెకండ్ ఏఎన్ఎంలను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని శనివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్, ఇంతేరాల వెంకటేశ్వర్లు, సెకండ్ ఏఎన్ఎంలు జి.అలివేలు,ఆర్.మాధవి, కె.కవిత, ఎం.విజయ, అరుణ, స్వరూప, ఝాన్సీ ఉన్నారు.

తుంగతుర్తి:మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి రెండవ ఏఎన్ఎంలు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎంలు ఎర్ర భారతి, జయమ్మ, స్వప్న, రజిత,కమల, రూప,బేబీ,స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్‌స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

చదువు మధ్యలో మానేసిన వారికి ఓపెన్‌స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ చైర్మెన్ షేక్ రహీం అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక బాపూజీ శాఖ గ్రంథాలయం నందు గ్రంథాలయ పితామహుడు ఎస్ఆర్ రంగనాథన్ జయంతి సందర్భంగా కోదాడ జారా డిస్టెన్స్ ఓపెన్‌స్కూల్ పోస్టర్‌ను కో ఆర్డినేటర్ షేక్. జాహిర్‌తో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. చదువు మధ్యలో మానేసిన వారికి తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ను పూర్తి చేసుకునేందుకు ఓపెన్ స్కూల్ ఒక వరం లాంటిదన్నారు.14 ఏండ్లు దాటి రాయడం, చదవడం వచ్చినవారు తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియంలు కలవని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జారా డిస్టెన్స్ కాలేజ్ కోఆర్డినేటర్ షేక్ జాహిర్, సంగిశెట్టి గోపాల్, బత్తుల ఉపేందర్, నర్సింహారావు,శేఖర్, ఆరిఫ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవ కోసమే పాదయాత్ర చేస్తున్నా

- ఎన్నారై సాముల జైపాల్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

సమాజ సేవ కోసమే పాదయాత్ర చేస్తున్నానని సాములు జైపాల్‌రెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ సాముల జైపాల్‌రెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని చిమిర్యాల, ద్వారకుంట గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించి మాట్లాడారు.హుజూర్‌నగర్ వేపల సింగారం గ్రామ వాసినని సాములు జైపాల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న పాదయాత్ర కార్యక్రమాన్ని అనంతగిరి మండలం గొండ్రియాల గ్రామం నుండి ప్రారంభించానన్నారు.ఈ ప్రాంతంలోనే పుట్టి ఇక్కడే చదివానని తెలిపారు.అనంతరం విదేశాలకు వెళ్లి స్థిరపడి ఒక పారిశ్రామిక వ్యక్తిగా ఉన్నానని తెలిపారు. ఫౌండేషన్ ద్వారా వందల మందికి వేల మందికి సహాయం చేస్తున్నా ఏదో అసంతృప్తి మనస్సులో ఉందన్నారు.దీంతో ఫౌండేషన్ పెట్టి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు. ఈనెల 12 నుండి 16వ తారీకు వరకు కోదాడ మండలంలో అన్ని గ్రామాలు పాదయాత్ర చేస్తానని తెలిపారు.పాదయాత్రలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.కోదాడ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే బరిలో ఉన్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొప్పుల కోటిరెడ్డి, ఆయా గ్రామాల గ్రామస్తులు పాల్గొన్నారు.



వెంకటయ్యకు నివాళులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని నాగులపహాడ్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ వగ్గు రాములు మామ పెరపంగి వెంకటయ్య శనివారం మృతిచెందగా ఆయన మృతదేహానికి పలువురు వేర్వేరుగా హాజరై పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. పరామర్శించిన వారిలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్‌తూముల భుజంగరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తూముల సురేష్‌రావు, పీఏసీఎస్‌చైర్మెన్ నాతాల జానకిరాంరెడ్డి, సర్పంచ్ చెన్ను శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు కొండ జానకిరాములు, మాజీ ఎంపీపీ మండలి జ్యోతిపిచ్చయ్య, కాంగ్రెస్ పార్టీగ్రామ అధ్యక్షులు నారాయణ ప్రవీణ్ రెడ్డి, ఒగ్గు దేవయ్య ఆకారపు సైదులు, ఏపూరి నగేష్, నారాయణ లింగారెడ్డి, జగ్గారెడ్డి, మచ్చ నాగయ్య పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-సూర్యాపేట

విద్యారంగంలో దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని యూఎస్పీసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాయకులు ఎం.సోమయ్య,సీహెచ్ రాములు, ఎం. కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం స్థానిక వాణిజ్యభవన్ కేంద్రంలో యూఎస్పీసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయుల మహాధర్నానుద్దేశించి వారు మాట్లాడారు.రాష్ట్రంలో పీఆర్సీ కమిటీని వేయాలని, జులై 1, 2023 నుండి మధ్యంతర భృతి మంజూరు చేయాలని డిమాండ్‌చేశారు.కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని కోరారు.నూతన జాతీయ విద్యావిధానం-2020ను రద్దు చేయాలని కోరారు.ఉద్యోగులకు ఆరోగ్య పథకాన్ని ఉద్యోగులపై భారం పడకుండా సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు.అన్ని యాజమాన్యాల విద్యాసంస్థల్లోని ఉద్యోగ ఉపాధ్యాయులకు నగదు రహిత వైద్యం అందించాలని కోరారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను పర్యవేక్షణ అధికారుల పోస్టులను పదోన్నతులతో భర్తీ చేసి అనంతరం ఏర్పడిన ఉపాధ్యాయ ఖాళీల భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేయాలని పేర్కొన్నారు. కాంటాక్ట్,అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు.ఆర్థిక శాఖలో పెండింగ్‌లో ఉన్న ఉద్యోగులు, ఉపాధ్యాయుల సప్లమెంటరీ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ధర్నాకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు మద్దతు పలికారు.ఈ ఉపాధ్యాయుల దీక్షా శిబిరంలో యూఎస్పీసీ నాయకులు ఎస్.సోమయ్య, పి.ముత్తయ్య, ఆర్.లింగయ్య, ఎస్.అనిల్‌కుమార్,సీహెచ్.భిక్షం, పి.వెంకటేశ్వరరావు, పి.శ్రీనివాసరెడ్డి,ఆర్.రామనర్సయ్య,సీహెచ్.వెంకటేశ్వర్లు, జి.వెంకటయ్య, ఎం.సుభాని, ఎం.దశరథ, రామారావు, ఎం.వెంకన్న,టి.పూలన్, పి.వెంకటేశ్వర్లు, బి.పాపిరెడ్డి, పి.వీరన్న, కె.యోగానంద్, నాగేశ్వర్‌రావు, ఎస్.యాకయ్య,కె.వేణు, వి.రమేష్, జె.రమణ, బి.ఆడం, పి.నర్సయ్య, ఎండి సిద్దిక్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

లింగాయత్ లింగ బలిజ సంఘం భవనానికి స్థలపరిశీలన

- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



లింగాయత్ లింగ బలిజ సంఘం భవనానికి కలెక్టర్ వెంకట్రావు శనివారం స్థలపరిశీలన చేశారు.సూర్యాపేట పట్టణంలోని కుడకుడరోడ్డు సర్వేనెంబర్ 110లో ప్రభుత్వ భూమిని, కుడకుడసబ్‌స్టేషన్ వెనక గల సర్వే నెంబర్ 126/2లో గల ప్రభుత్వ భూమిని పరిశీలించారు. లింగాయత్ లింగ బలిజ సంఘం భవన నిర్మాణం కోసం 10గుంటలభూమిని లింగ బలిజలకు శ్మశానవాటిక కోసం 20 గుంటలభూమిని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆదేశాల ప్రకారం సూర్యాపేట పట్టణంలో గల ప్రభుత్వ భూములను పరిశీలించి భవన నిర్మాణానికి అనువైన 30 గుంటల భూమిని త్వరలో లింగ బలిజ వారికి అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ నాగబ్రహ్మాచారి, తహసీల్దార్ రంగారావు, ఏడీ ల్యాండ్ సర్వేయర్ నాగేందర్, సర్వేయర్ శ్రీనివాస్, సంఘం అధ్యక్షులుఎస్.రాజశేఖర్, అధికారులు పాల్గొన్నారు.

పాపన్న జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు

నవతెలంగాణ-గరిడేపల్లి



బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు కోరారు.మండలపరిధిలోని పొనుగోడు గ్రామంలో కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు మండవ సైదులు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్ర శనివారం మెయిన్‌బజార్‌లో సర్వాయి పాపన్న 373వ జయంతి ఉత్సవాలు ఆగస్టు 2 నుండి 18 వరకు జయప్రదం చేయాలని, 18 న సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్‌హాల్‌లో సభ నిర్వహిస్తామన్నారు.అమరుల యాదిలో పేరుతో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని,దీనికి అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జేరిపోతుల కృష్ణ, జిల్లా కమిటీసభ్యులు అబ్బగాని కాశయ్య,బోడ పరుశరాములు, బోడసైదులు, గీత కార్మికలు మండలనాగయ్య, అనంతులనారాయణ, అనంతుల రాములు, చామకూరి వెంకటయ్య, నేలపట్ల లింగయ్య, చామకూరి వెంకన్న, అనంతుల పద్మ అనంతుల వెంకమ్మ ,మంగవెంకన్న, చామకూరి అంజి, బత్తిని సైదులు, బత్తిని వెంకటప్పయ్యపల్లాసైదమ్మ, నేలపట్ల నారాయణ, నేలపట్ల శ్రీనివాస్, మంగ శివ, అనంతుల వెంకటేశ్వర్లు,అనంతుల చిన్న వెంకన్న, రాచకొండ రామనర్సయ్య, నక్క సుందరయ్య బూర అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ 2 పరీక్షలను మూడు నెలలు వాయిదా వేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ

నవతెలంగాణ-సూర్యాపేట

ఈనెల 29, 30వ తేదీలలో నిర్వహించే గ్రూప్ 2 పరీక్షలను మూడు నెలలు వాయిదా వేసి అభ్యర్థుల పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ డిమాండ్ చేశారు.శనివారం స్థానిక కొత్త బస్టాండ్ సమీపంలో రాస్తారోకో నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు.ఈనెల 23వ తేదీ వరకు గురుకుల బోర్డు పరీక్షలు, జూనియర్ లెక్చరర్ల పరీక్షలు ఉన్నందున గ్రూప్-2 పరీక్ష ప్రిపరేషన్‌కు విద్యార్థులకు సమయం సరిపోవడం లేదన్నారు. పరీక్ష సిలబస్ మారడంతో విద్యార్థులు కన్ఫ్యూజన్ కు లోనవుతున్నారన్నారు. గ్రూప్ 2 అభ్యర్థుల కోరిక మేరకు మూడు నెలలు పరీక్షలు వాయిదా వేసి అభ్యర్థులకు న్యాయం చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న అభ్యర్థులపై విద్యార్థి సంఘ నాయకులపై అక్రమ కేసులు బనాయించడం లాఠీచార్జి,అరెస్టులు చేయడం హేయమైన చర్య అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అరుణ్, అరవింద్,మధు, సతీష్, యాకన్న, అభిలాష్, నర్సింహ, శ్రీను, వేణు, నాగరాజు పాల్గొన్నారు.



చికిత్స పొందుతున్న మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-పెన్‌పహాడ్

సూర్యాపేటరూరల్ మండలం భాషనాయక్ తండాకు చెందిన బండారు లింగమ్మ(45) మండల కేంద్రంలో ఈనెల 6వ తేదీన ఎలుకల మందు తాగిన విషయం విధితమే.వెంటనే ఆమెను సూర్యాపేట ప్రభుత్వాస్పత్రికి తీసుకొని మూడు రోజుల చికిత్స అనంతరం ఇంటికి తీసుకొని రాగా, శుక్రవారం రోజు మరల ఆమె పరిస్థితి విషమించడంతో ఖమ్మంలోని ఒక ప్రయివేట్ ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మరణించింది.పోలీసులు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు.కాగా మృతురాలు కొడుకు మహేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కలుపు మందు తాగిన వ్యక్తి మృతి

నవతెలంగాణ-కోదాడరూరల్

కలుపు మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..మండలపరిధిలోని మంగళ్‌తండా గ్రామంలో ధరావత్ భద్రు (45) భార్య పద్మ వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.వీరికి ఇద్దరు పిల్లలు. గురువారం రాత్రి మద్యం తాగి వచ్చిన బద్రు ని కుటుంబ సభ్యులు ప్రశ్నించడంతో క్షణికావేశంలో పక్కనే ఉన్న కలుపు మందును తీసుకొని తాగడంతో గమనించిన కుటుంబ సభ్యులు బంధువులు బద్రుని ప్రభుత్వాస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు.అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.బద్రు చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు.మృతుని కుమారుడు రాజు ఫిర్యాదు మేరకు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బహిరంగసభకు తరలిన సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు

నవతెలంగాణ-కోదాడరూరల్

సీపీఎస్ రద్దు పాత పెన్షన్ సాధన కోసం శనివారం పట్టణం నుండి భారీ సంఖ్యలో సీపీఎస్ ఉద్యోగులు,ఉపాధ్యాయులు వాహనాలలో చలో హైదరాబాద్ బహిరంగ సభకు తరలివెళ్లారు.ఈ సందర్భంగా సీపీఎస్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగుల సైదులు మాట్లాడుతూ ఎగ్జిబిషన్‌గ్రౌండ్ నాంపల్లి హైదరాబాదులో జరిగే భారీ బహిరంగసభకు దేశంలోని పలు రాష్ట్రాల నుండి సీపీఎస్ ఉద్యోగ నాయకులు రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు సీపీఎస్ విధానంలోని లోపాలను ప్రభుత్వానికి తెలియజేయాలని తెలిపారు. తరలిన వారిలో కోదాడ, అనంతగిరి, మేళ్లచెరువు చింతలపాలెం, మునగాల,నడిగూడెం, చిలుకూరు మండలాల సంబంధించిన సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయ నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కె.కర్నాకర్, ఎస్ కె సిద్దిక్, జబ్బార్, దస్తగిరి, శ్రీనివాస్,నాగేశ్వరరావు, వీరబాబు, ముక్తార్,సురేష్, జయ, రాము, కోటి, సతీష్ పాల్గొన్నారు.





కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి నియోజకవర్గంతో పాటు,రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు డాక్టర్ వడ్డేపల్లి రవి ఆశాభావం వ్యక్తం చేశారు.శనివారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.కాంగ్రెస్ మేనిఫెస్టోను ఇంటింటికి తీసుకెళ్లాలనే అధిష్టానం ఆదేశం మేరకు సోమవారం నుండి ఇంటింటా కాంగ్రెస్ ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. మేరకు రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ, రూ.500 గ్యాస్ సిలిండర్,ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు, ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగులకు రూ.4 వేల నిరుద్యోగ భృతి, ఆరోగ్యశ్రీకి రూ. 5 లక్షల వరకు వైద్యం అందిస్తామన్నారు.అనంతరం ఇటీవల వైద్యం వికటించి మృతి చెందిన పసిపాప కుటుంబసభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుజ్జ నరేందర్, గుణగంటి రమేష్ ,తూము వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



పేట సిగలో పారిశ్రామిక కిరీటం

- 69 ఎకరాల్లో సకల హంగులతో
- ఉపాధికి కేరాఫ్ కానున్న ఇమామ్‌పేట పారిశ్రామిక వాడ
- ఆటోనగర్‌లో నిర్మితం కానున్న కార్మిక భవనం,ఈఎస్ఐ ఆస్పత్రి
- రూ16 కోట్ల మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం

నవతెలంగాణ-సూర్యాపేట

అభివృద్ధిలో పరుగులు పెడుతున్న సూర్యాపేట ఒడిలో ఇమామ్ పేట ఆటోనగర్ మరో మణిహారం కానుంది. జిల్లాకేంద్రానికి అత్యంత సమీపంలో ఉన్న ఇమామ్‌పేటలో ఆటోనగర్ నిర్మాణానికి విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఇదే ప్రాంతంలో 69 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టనున్నారు.ఈ మేరకు శనివారం పట్టణానికి సమీపంలోని ఇమామ్ పేటలో ఉన్న ఆటోనగర్ ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ కార్పొరేషన్ ఎండి నర్సింహారెడ్డి, కలెక్టర్ వెంకట్రావు, ఆర్డీవో ఇతర అధికారులతో కలిసి ఆటోనగర్‌ప్రాంతాన్ని సందర్శించిన మంత్రి అక్కడే సమీక్షా సమావేశం నిర్వహించారు. మంత్రి చొరవతో త్వరలో వందలాది పరిశ్రమలు ఇక్కడ కొలువుదీరనున్నాయి. తాజాగా ఏర్పాటు చేస్తున్న ఇండస్ట్రియల్ పార్క్‌తో యువతకు, కార్మికులకు మరిన్ని అవకాశాలు లభించే అవకాశం ఉంది. నిర్మాణాల కోసం రూ.16 కోట్ల మంజూరు కోసం అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

సకల హంగులు.. అద్భుత నిర్మాణాలు..

కార్మిక భవనం,ఈఎస్ఐఆస్పత్రి,విశాలరహదారులు, అబ్బురపరిచే కమాన్‌లతో ఇమామ్‌పేట ఇండస్ట్రియల్ పార్క్ లో సకల హంగులతో నిర్మాణాలు రూపుదిద్దుకోనున్నాయి.పారిశ్రామిక పార్క్ ముందు ఆకట్టుకునే కమాన్, ముందు రహదారి నుండి చివరి వరకు విశాలమైన రహదారులు, కార్మికుల శ్రేయస్సు కోసం కార్మిక సంక్షేమ భవనం, వారి ఆరోగ్యంకోసం సకల సదుపాయాలతో ఈఎస్ఐ ఆస్పత్రి వంటి నిర్మాణాలు రూపుదిద్దుకొనున్నాయి. నిర్మాణాల నాణ్యతలో రాజీ పడే ప్రసక్తేలేదని మంత్రి జగదీశ్‌రెడ్డి అధికారులకు సూచించారు.అతి త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు.అత్యాధునిక పారిశ్రామిక పార్క్‌లో ఇంకా చేపట్టాల్సిన నిర్మాణాలు, సౌకర్యాలపై ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

తెలంగాణ మత్స్య శాఖలో కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని మత్స్యకారుల మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శీలం శ్రీను డిమాండ్ చేశారు. శనివారం స్థానికంగా ఆయన మాట్లాడారు.మత్స్య పరిశ్రమ అభివృద్ధి కోసం 2017 జూలై నెలలో ఉద్యోగాల నియామకానికి జీవో విడుదల చేసి సుమారు 193 మందిని కాంట్రాక్టు పదతిలో నియమించారన్నారు.వారిని రెగ్యులర్ చేయాలని సదరు ఉద్యోగులు అనేకమార్లు కోరారన్నారు.ప్రభుత్వం ఉద్యోగుల డిమాండ్లను పట్టించుకోకపోవడంతో నిరాశతో మనోవేదనతో కొట్టుమిట్టాడుతున్నారన్నారు.ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి శాఖ అభివృద్ధికి చేయూతనందించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో జల వనరుల సమీపంలో చేపపిల్లల ఉత్పత్తి కేంద్రాలను నిర్మించాలని కోరారు. ప్రభుత్వం చేపపిల్లల పంపిణీని నిలుపుదల చేసి సొసైటీలకు నిధులు కేటాయించాలని కోరారు.శిఖం భూముల ఆక్రమణల నిలుపుదల చేసేందుకు హద్దురాళ్ళు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఆయన వెంట ఆ సంఘం నాయకులు పలువురు ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని సీజ్ చేసిన ఘటన శనివారం చోటుచేసుకుంది.ఎస్ఐ నర్సింగ్ వెంకన్నగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని దోసపహాడ్ మూసీ నుండి ఇసుక అక్రమ రవాణా

కొనసాగుతున్న మండల దీక్ష

రాజాపేట:రాజపేట మండలం లోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే జీజిట్ ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న శనివారం 368 రోజుకు చేరుకుంది. ఈ దీక్షకి సర్పంచ్ గాడి పల్లి శ్రావణ్ కుమార్, గుర్రం సిద్దిరాములు, బొద్దులవెంకటేశం, గుర్రంఆంజనేయులు, చల్లురిచిన్నపోచయ్య, ఎలగందులశ్రీనివాస్ , బల్లనరహరి, కటకంనగేష్, కటకంశివ, శ్యామలాభాస్కర్, కటకంగణేష్, గణపురంనర్సింహులు, లెల్లెపటిపాపిరెడ్డి, బల్లబాలరాజు, యం.డి.హుస్సేన్, గొట్టిపములశ్రీనివాస్ సత్యనారాయణ సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొరియర్ రేణుక పెంటయ్య గౌడ్, ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్, మాజీ సర్పంచ్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో రైతు మృతి


నవతెలంగాణ-తుర్కపల్లి

విద్యుద్ఘాతంతో రైతు మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండలం తిరుమలాపూర్ గ్రామ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ధనికైనా కరుణాకర్(35) తన వ్యవసాయ బావి వద్ద బోరు రిపేరు చేస్తుండగా బోర్లోకి దింపుతున్న పైపు ప్రమాదవశాత్తు పైన ఉన్న వైర్లకు తగిలింది. దీంతో విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.ఎస్సై రాఘవేందర్ గౌడ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు.

నాసిరకం విత్తనాలతో...
నష్టపోతున్న రైతులు




• నామమాత్రపు తనిఖీలతో చేతులు దులుపుకుంటున్న అధికారులు


TAX INVOICE
TRISHIKA SEEDS, PESTICIDES & FERTILIZERS
Bill To
Invoice Amount in Words
Seventeen Thousand Rupees only
Payment mode
Terms and Conditions

నవతెలంగాణ -భువనగిరిరూరల్

నాసిరకం విత్తనాలతో రైతులు పంటను సాగు చేసి నష్టపోతున్నారు. నాసిరకం విత్తనాలు సరిగా మొలకెత్తకపోవడం, మొలకెత్తిన తర్వాత నాటు వేస్తే అవి ఎదగకపోవడం, ఎదిగిన సరియైన పంట దిగుబడి రాకపోవడం, పంట దిగుబడిలో తెగుళ్లను తట్టుకోకపోవడం ఇలా చాలా రకాలుగా రైతులు నష్టపోతున్నారు. ప్రతి సంవత్సరం నకిలీ విత్తనాలతో రైతుల నష్టపోతున్నారు. అయినప్పటికీ అధికారులు అలసత్వంతో కేటుగాళ్ల నకిలీ విత్తనాలను ,నకిలీ కంపెనీలు పేర్లు పెట్టి ,అధికారులను మామూలు మత్తులో తడిపి వాటికి అనుమతులు మంజూరు చేయించుకుంటున్నారు.నిత్యం వ్యవసాయ శాఖ అధికారులు పంట వేసిన రైతుల పొలాలను పరిశీలించాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ కూడా వ్యవసాయ శాఖ అధికారులు పొలాలను పరిశీలించిన దాఖలు కనిపించడం లేదు.



మార్కెట్లో చలామణిఅవుతున్న నకిలీ విత్తనాలు, పట్టించుకోని అధికారులు

భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు జంగారెడ్డి తన వ్యవసాయ పొలంలో సిరిట్ సీడ్స్ ను సీరియల్ నెంబర్ 133, లాట్ నెంబర్ 2358-205073 గల సిరి - సూపర్-64 నెంబర్ గల 10 కేజీల క్వాంటిటీ గల 5 బ్యాగులను బ్యాగుకు 760 రూపాయలు చొప్పున 3800 రూపాయలకు హైబ్రిడ్ విత్తనాన్ని కొనుగోలు చేశారు. పాయినీర్ కంపెనీకి సంబంధించిన 27P37 రకానికి చెందిన 12 బ్యాగులను ఒక బ్యాగుకు 1100 రూపాయల చొప్పున 13200 కు కొనుగోలు చేశారు.మొత్తం 17 వేల రూపాయల విత్తనాలను కొనుగోలు చేసి పంటను సాగు చేశారు. తీరా చూస్తే నారు పోసి నాటు వేసిన తర్వాత ఏమాత్రం ఎదుగుదలకు లేకపోవడంతో రైతు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు పూర్తిస్థాయిలో ఎరువులు విత్తనాలు సరఫరా చేసే డీలర్ల వద్ద ఉండే కంపెనీలను సర్టిఫై చేయకపోవడంతో ఇదే చాలా నకిలీ విత్తనాలు మార్కెట్ లో చలమణిఅవుతున్నాయి. డిజిటల్ మార్కెటింగ్ యుగంలో వివిధ రకాల పేర్లతో మార్కెట్లోకి సరఫరా చేస్తున్నారు. అయినా అధికారులు మాత్రం స్పందించడం లేదని ఆరోపణలు ఉన్నాయి.

నకిలీ విత్తనాల అని తెలితే చర్యలు తీసుకుంటా
మండల వ్యవసాయాధికారి పావని

ఎక్కడైనా సరే ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటాం. నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఫీల్డ్ విజిట్ చేసి వివరాలను సేకరించి, నకిలీ విత్తనాలను తెలితే తగిన చర్యలు తీసుకుంటాం.



17వేల రూపాయల విత్తనాలను కొనుగోలు చేశాను
రైతు జంగారెడ్డి

నాగిరెడ్డిపల్లి గ్రామంలో సిరి సీడ్స్ 5, పాయినేర్ సీడ్స్ 12 బ్యాగులను 17 వేలకు కొనుగోలు చేశాను. నారు పోసి నాటు వేసిన తర్వాత చేను ఎదగలేదు. అధికారులు విచారణ జరిపి, తమకు న్యాయం చేయాలి.

మిషన్ భగీరథకార్మికులకు కనీస వేతనమివ్వాలి

•సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి



నవతెలంగాణ -చౌటుప్పల్ రూరల్

మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనమివ్వాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం మిషన్ భగీరథ ఈఈ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్మికులతో దశాబ్ద కాలంగా కాంట్రాక్టు పద్ధతిలో పనులు చేయించుకుంటూ కనీస వేతనమివ్వడంలేదన్నారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, కార్మికులకు ఈఎస్ఐ,పిఎఫ్,బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జంజీరాల శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి మల్లేష్ , జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా శ్రవణ్, వేణు,శంకర్,వెంకట్ రెడ్డి,భాస్కర్,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పల్లె నిద్రతో కాంగ్రెస్‌లో జోష్

నవతెలంగాణ- ఆలేరుటౌన్



ఆలేరు నియోజకవర్గం లోని గిరిజన తండాలలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి , ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బీర్ల ఐలయ్య చేపట్టిన పల్లెనిద్రతో కాంగ్రెస్ పార్టీలో జోష్ పెరిగింది.బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా చూసి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తక్షణమే ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గిరిజన తండాలలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహిస్తున్నారని పార్టీ కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి,ఎంపీ కోమటిరెడ్డి వెంకట రెడ్డి ,పిలుపు మేరకు గ్రామీణ ప్రాంతాల్లో, తండాల్లో, పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. ఇన్చార్జ్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య రాష్ట్రంలో నిర్వహిస్తున్న పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా బీర్ల ఐలయ్య (కేకే) కంద్ల కుంట తండాలో తిరిగి ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు . తొమ్మిదిన్నర సంవత్సరాలు ఫామ్ హౌస్ లో గాఢ నిద్రలో పడుకున్న కేసీఆర్ ఎలక్షన్లు వస్తున్నాయనే ఓటమి భయముతో ఆచరణకు సాధ్యం కానీ హామీలను ఇస్తున్నాడని, కేసీఆర్ ఈసారి ఎన్ని డ్రామాలు వేసిన తెలంగాణ ప్రజలు కేసీఆర్ జిమ్మిక్కులను తిప్పి కొడతారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కయమని పల్లె నిద్ర సందర్భంగా ప్రసంగిస్తున్నారు.తండా వాసులతో కలసి సహపంక్తి భోజనం చేస్తున్నారు .రాత్రి తండాలో కలియతిరిగి అక్కడనే బస చేస్తున్నారు .పల్లెనిద్ర కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. బీర్ల ఐలయ్య చేపట్టిన పల్లె నిద్ర కాంగ్రెస్ పార్టీకి బలాన్ని చేకూరుస్తుందని పలువురు విశ్లేషించుకుంటున్నారు.

తుమ్మలకు పలువురి నాయకుల నివాళి

నవతెలంగాణ -వలిగొండరూరల్

మండలంలోని నర్సాయగూడెంకు చెందిన మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ సీనియర్ రాజకీయ నాయకుడు తుమ్మల నర్సయ్య శుక్రవారం గుండెపోటుతో తిరుపతిలో మృతిచెందాడు. శనివారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,భువనగిరి శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, భువనగిరి నియోజకవర్గ సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ పంజాల రామాంజనేయులు గౌడ్ నర్సయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మండలంలోని వివిధ గ్రామాలలోని నాయకులు, అభిమానులు,ప్రజలు ఎక్కువ సంఖ్యలో తరలివచ్చారు.

యాదవ కమిటీని సన్మానించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ- రామన్నపేట



నూతనంగా ఎన్నికైన రామన్నపేట మండల యాదవ కమిటీని శనివారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నార్కట్ పల్లి లోని ఆయన క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ రానున్న కొద్ది రోజుల్లో మండలంలో యాదవ సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తానన్నారు. సంఘం భవన నిర్మాణానికి గతంలో ఇచ్చిన 15 లక్షల కాకుండా మరో 15 లక్షలు మంజూరు చేయిస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడుగా తిరుగుడు మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి జంగిలి నర్సింహ,యాదవ విద్యావంతుల వేదిక అధ్యక్షుడు గోగు వెంకటేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి చల్ల ఆనంద్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఆవుల ఉపేందర్, దోమల సతీష్, రేఖ యాదయ్య, పోషబోయిన.మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

14న తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



నవతెలంగాణ -యాదగిరిగుట్ట

భూ, స్థానిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 14న తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, బ్రిడ్జీలు నిర్మించాలని, గృహ లక్ష్మీ పథకం, సామాజిక తరగతులకు ఇచ్చే ఆర్థిక సహకారాన్ని గ్రామసభల ద్వారా లబ్దిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐఎం మండల కార్యదర్శ బబ్బూరి పోశెట్టి నాయకులు ఎస్ కే లతీఫ్ బండ్రెడ్డి ఈశ్వర్ రెడ్డి నల్ల మల్లయ్య నూకల భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ: స్థానిక సమస్యల పరిష్కారం కోసం ఈనెల 14న తహసీల్దార్ కార్యాలయం వద్ద జరుగు మహా ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కోరారు. శనివారం స్థానిక ఆ పార్టీ కార్యాలయం వద్ద కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అనేక స్థానిక సమస్యలతో ప్రజలు బాధపడుతున్నారని వాటి పరిష్కారంలో ప్రభుత్వం,స్థానిక అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని అన్నారు వలిగొండ బ్రిడ్జి పై,నాగారం గ్రామంలో పడిన గుంతలను వెంటనే పూడ్చాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఈర్ల పల్లి ముత్యాలు, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కల్కురి రాంచందర్,మండల కమిటీ సభ్యులు వాకిటి వెంకట్ రెడ్డి, బుగ్గ చంద్రమౌళి,కర్ణకంటి యాదయ్యదొడ్డి భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : ఈనెల 14న తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. పట్టణంలో కరపత్రాలను ఆయన విడుదల చేసి మాట్లాడారు. పట్టణకేంద్రంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు గంధ మల్ల మాతయ్య, బందేల ఎల్లయ్య, యాకూబ్ సంతోష్, యూ సుబ్బి పాల్గొన్నారు.

భువనగిరిలో టీడీపీ నుంచి పోటీ చేస్తాం

•భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం కోఆర్డినేటర్ మన్నే సంజీవరావు

నవతెలంగాణ- భువనగిరిరూరల్



రానున్న ఎన్నికల్లో భువనగిరి నుంచి టీడీపీ బరిలో ఉంటుందని ఆ పార్టీ భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం కోఆర్డినేటర్ మన్నే సంజీవరావు తెలిపారు. శనివారం ఆపార్టీ భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్లమెంటు నియోజవర్గ అధ్యక్షులు కుందారపు కృష్ణ చారితో కలిసి మాట్లాడారు. నియోజవర్గంలోని ఏ గ్రామానికి వెళ్లినా టీడీపీ చేపట్టిన చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు కనబడుతున్నాయన్నారు. మరొకసారి టిడిపికి అవకాశం కల్పిస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్, భువనగిరి , వలిగొండ, బీబీనగర్, పోచంపల్లి మండలాల అధ్యక్షులు ఎర్రబోయిన రమేష్ యాదవ్, కల్లూరి నవీన్ కుమార్, జొన్నవాడ భాస్కర్ రెడ్డి,మీసాల నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

మూసీనది ఒడ్డున వ్యక్తి హత్య

మోత్కూరు:మోత్కూరు మండలం పొడిచేడు గ్రామంలోని మూసీనది ఒడ్డున ఓ వ్యక్తి హత్యకు గురయ్యాడు. పొడిచేడు గ్రామంలోని మూసీనది ఒడ్డున గంగదేవమ్మ గుడి సమీపంలో శనివారం అనుమానాస్పదస్థితిలో గుర్తు తెలియని వ్యక్తి చనిపోయి ఉండటం గమనించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారమిచ్చారు. మోత్కూరుఎస్ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతుడు ఆత్మకూరు(ఎం) మండలం లింగరాజుపల్లి గ్రామానికి చెందిన సల్ల సైదులు (35)గా గుర్తించారు. శుక్రవారం రాత్రే అతన్ని హత్య చేసి ఉంటారని, సైదులు మెడకు తాడుతో ఉరి వేసిన ఆనవాళ్లు ఉండటంతో అతన్ని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసినట్టు భావిస్తున్నారు. సైదులును ఇక్కడకు తీసుకవచ్చి హత్య చేశారా లేక ఎక్కడైనా చంపి శవాన్నిఇక్కడకు తీసుకవచ్చి పడేశారా అన్నది తెలియడం లేదు. భువనగిరి నుంచి క్లూస్ టీం వచ్చి ఆధారాలు సేకరించారు. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని, శవాన్ని పోస్టుమార్టం కోసం రామన్నపేట ఏరియా ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసి రామన్నపేట సీఐ మోతీరాం ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

రూ.30వేల ఆర్థిక సహాయం అందించిన కుంభం

నవతెలంగాణ -వలిగొండ రూరల్



మండలంలోని నాతాళ్ల గూడెం గ్రామానికి చెందిన యువ రైతు జెట్ట లింగస్వామి ఇటీవల విద్యుద్ఘాతంతో మృతి చెందారు. శనివారం కుంభం అనిల్ కుమార్ రెడ్డి మృతుని ఇంటికి వెళ్లి ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి 30వేల రూపాయలఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజ్, గ్రామ సర్పంచ్ ఉలిపే మల్లేశం, ఎంపీటీసీ మోటే నరసింహ, మాజీ సర్పంచ్ బుచ్చయ్య, బోళ్ల శ్రీనివాస్, కంకల కిష్టయ్య, ఉద్దగిరి భాస్కర్, వీరమల్ల బాలేశ్వర్, బాల్ రాజ్, పరంధామ తదితరులు పాల్గొన్నారు.

బదిలీలు, ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని ధర్నా

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. యూఎస్‌పీసీ జిల్లా బాధ్యులు మిరియాల దామోదర్, మైలారంసత్తయ్య, పరిపూర్నాచారి, శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ఈ ధర్నానుద్దేశించి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు పి.నాగిరెడ్డి మాట్లాడుతూ. 8ఏండ్ల నుండి ప్రమోషన్స్, 5ఏండ్ల నుండి బదిలీలు లేవన్నారు. ప్రమోషన్స్ ఇవ్వకపోవడం వలన మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉప విద్యాశాఖ అధికారుల పోస్టులన్నీ ఖాళీగా ఉండటం వలన పర్యవేక్షణలోపించిందన్నారు. సీపీఎస్‌ను రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ,జిల్లా ప్రతినిధులు సిల్వేరు మహేష్, ఎస్ భాస్కర్, మెతుకు సైదులు, ఎస్ లక్ష్మినర్సింహ రెడ్డి, సతీశ్ ,వెంకటా చారి,సత్తయ్య, వెంకట్ రెడ్డి, మల్లేశం పాల్గొన్నారు.



ఆలేరు పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరు



నవతెలంగాణ -ఆలేరుటౌన్

పట్టణ అభివృద్ధికి,రాష్ట్ర ప్రభుత్వ విప్ , శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ఇటీవల జరిగిన శాసనసభ లో సమావేశాలలో 41 లక్షల ,60 వేల రూపాయలు నిధులు మంజూరు చేయించారని మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, బిఆర్ఎస్ ఆలేరు పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం అన్నారు. పట్టణంలో శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ ఏర్పాటు తర్వాత రూ.20 కోట్లతో సీసీ రోడ్లులు, డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం, సమీకృత మార్కెట్, శ్మశానవాటిక నిర్మాణాలు పట్టణకేంద్రంలో పలు అభివృద్ధి పనులకు రూ.41 కోట్లా61 లక్షలు కేటాయించినట్టు తెలిపారు. ఫ్రెండ్స్ క్లబ్ బ్యాలెన్స్ పనులకు 5 లక్షలు, ఈద్గా పనులు 5 లక్షలు, మిల్క్ సిస్టం లక్ష 60 వేలు,7 ,8 ,9 వార్డులలో అభివృద్ధి పనులకు, మహిళా బిల్డింగ్, పద్మశాలి భవనం, యూత్ భవనాలు నిధులు కేటాయించినట్టు తెలిపారు. ఎమ్మెల్యే చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చూసి ఓర్వలేక కొందరు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ చింతకింది మురళి,ఆత్మ చైర్మెన్‌జల్లి నరసింహులు, కౌన్సిలర్లు ఆర్.నరసింహులు, కే శ్రీకాంత్,మార్కెట్ డైరెక్టర్లు కుండె, సంపత్ పత్తి. వెంకటేష్,తూర్పు గూడెం సర్పంచ్ వంగళ శ్రీశైలం, శ్రీ కృష్ణ పాల సంఘంచైర్మెన్ సురేష్ దయ్యాల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

అర్జీదారులందరికీ ఇండ్లు మంజూరు చేయాలి

నవతెలంగాణ -యాదగిరిగుట్ట



ప్రభుత్వం ప్రకటించిన గృహలక్ష్మి పథకం ద్వారా అర్జీదారులందరికి ఇండ్లు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు డిమాండ్ చేశారు.శనివారం ఆ పార్టీ మండల కార్యవర్గ సమావేశం 8వ వార్డులో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటిస్థలాలు, ఇండ్లు మంజూరు కావాలని నిరుపేదలు చాలా ఏండ్లుగా జిల్లాలో ఆందోళనలో నిర్వహిస్తే రాష్ట్ర ప్రభుత్వం అత్యవసరంగా మూడు రోజుల వ్యవధిలోనే అర్జీలు పెట్టుకోవాలని ప్రకటించడం సిగ్గుచేటన్నారు..ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరు రాజయ్య, కళ్ళెం కృష్ణ , పేరబోయిన మహేందర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు,మండల కార్యవర్గ సభ్యులు పేరబోయిన బంగారు ,గోపగాని రాజు ,శాఖ కార్యదర్శి ముక్కార్ల పెంటయ్య ,గుండు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌లో వినతులు

ఆలేరుటౌన్: నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగిన ప్రజా దర్బారులో నాయి బ్రాహ్మణ సంఘం , కార్పెంటర్ల సంఘం తమకు సంఘ భవనం కొరకు స్థలం, భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థల పరిశీలన కొరకు ఉన్నతాధికారులకు సుచనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శివ, సభ్యులు రాము, కార్పెంటర్ల సంఘం సభ్యులు శ్రీనివాస ఆచారి, బ్రహ్మచారి ఇతర సభ్యులు పాల్గొన్నారు.

వాటర్ క్యాన్లు పంపిణీ

ఆలేరు రూరల్ :మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో బీర్ల ఫౌండేషన్ చైర్మెన్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో శనివారం 400 వాటర్ క్యాన్ లను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ అందజేశారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశ్వర రాజు, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నీలం వెంకటస్వామి ,ఎంపీటీసీ ప్రశాంత్ నాయకులు గాజుల దశరథ, కంతి నాగరాజు, అందే అఖిల్ ,సురేష్ ,ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

రూ.30వేలఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ -యాదగిరిగుట్ట



పట్టణంలోని యాదగిరి పల్లి గ్రామానికి చెందిన సీస రాజయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించడం తో వారి కుటుంబానికి గుట్ట పిఎసిఎస్ సొసైటీ ద్వారా పదివేల ఆర్థిక సహాయాన్ని చైర్మన్ ఇమ్మడి రామ్ రెడ్డి శనివారం కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో రాజయ్య కూమారులు మాజీ ఎంపీటీసీ సీస క్రిష్ణ ,బ్యాంక్ సీఈవో ఆంజనేయులు సిబ్బంది ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ సంపత్‌గౌడ్‌ను కలిసిన కౌన్సిలర్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

విజయపురి టౌన్ నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన సంపత్ గౌడ్‌ను నందికొండ మున్సిపాలిటీ 1వ వార్డు కౌన్సిలర్ మంగ్త నాయక్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు లింగాల పెద్దులు తదితరులున్నారు.

అవినీతి నిరూపిస్తే రాజీనామా చేస్తా

ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ

తన అవినీతిని ఆధారాలతో సహా నిరూపిస్తే స్వచ్ఛందంగా రాజీనామా చేస్తానని మర్రిగూడ మండల ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మర్రిగూడ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మెండమోహన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. కొంతమంది అసమ్మతి ఎంపీటీసీలు తనపై ఎలాంటి ఆధారాలు చూపించకుండా నిందారోపణ చేస్తున్నారని, ఇది సరైన వైఖరి కాదని పేర్కొన్నారు. గతంలో కొన్ని గ్రామాలకు నిధులు మంజూరు చేసిన ఆ గ్రామాల ఎంపీటీసీలు గ్రామ అభివృద్ధికి నిధులు ఉపయోగించుకోక పోవటంతో నిధులు రిటర్న్ వచ్చిన దాఖలాలు ఉన్నాయని, అలాంటివారు నిధులు తమకు ఇవ్వలేదని ఆరోపించడం విడ్డూరంగా ఉందన్నారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. అంతకుముందు సభ ప్రారంభించిన కాసేపటికి కొంతమంది ఎంపీటీసీలు ఎంపీపీపై ప్రశ్నల వర్షం కురిపించి తమ గ్రామాల అభివృద్ధికి ఎంపీపీ నిధులు మంజూరు చేయటం లేదని, తమకు సమాచారం ఇవ్వకుండా కార్యక్రమాలు చేపడుతున్నారని ఆరోపిస్తూ బై కాట్ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, ఎమ్మార్వో మహేందర్‌రెడ్డి, ఎంపీడీవో జే.వెంకటేశ్వరరావు, సూపరిండెంట్ సయ్యద్ యాకూబ్, వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ వేడుకలు

తెలంగాణ-దేవరకొండ

ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు శనివారం గాంధీనగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, శ్వేతరుణ పథకాన్ని విష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. నూతన జాతీయ విద్య విధానన్ని 2020 రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి బొడ్డుపల్లి అర్జున్, షేక్ శంశోద్దీన్, బాసవడ శైలజ, వట్టెపు శివకుమార్, నాయకులు నాయక్ సిద్ధార్థ్, ఎండీ.మాన్సున్ బాబా, కనకటి చంటి, నూనె అజిత్, ఆంజనేయులు, అరవింద్, మధు, శివ, పవన్, వినయ్, బర్గవ్, కళ్యాణ్, అంజి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

డిండి : సమరశీల ఉద్యమాల రథసారథి ఎఐఎస్ఎఫ్ 87 వసంతాలు పూర్తి చేసుకుని 88వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా డిండి మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాప్ ముందు ఏఐఎస్ఎఫ్ శ్వేత అరుణ పతాకాన్ని ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు సురిగి వినయ్ కుమార్ ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కనకాచారి, మండల సహాయకార్యదర్శి బొల్లె శైలేష్ ఎఐఎస్ఎఫ్ నాయకులు స్వామి, రాజేందర్, శివ, సాయికిరణ్, ప్రవీణ్, భాను, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని తేట్టకుంట, ఆర్లగడ్డ గూడెం గ్రామాలలో టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ఆధ్వర్యంలో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ హామీల కరపత్రం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మెన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, నాయకులు పెద్ద వెంకట్‌రెడ్డి, అంజి, సుధాకర్‌రెడ్డి, లింగయ్య, శ్రీను, కే.జాన్ రాజ్, వీ.మల్లయ్య, శంకర్, ఎం. వెంకన్న, జీ.అశోక్, ఎండీ.యూసుఫ్, వంటేపాక సతీష్, వంటెపాక ప్రసాద్, నల్గొండ మహేష్, పందిరి సతీష్, వెంకన్న పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



అక్రమ అరెస్టులు అప్రజాస్వామికమని బీఎస్పీ నల్లగొండ నియోజక వర్గ అసెంబ్లీ అధ్యక్షులు దున్న లింగస్వామి, నియోజకవర్గ ఇన్‌చార్జి కొల్లు వినోదాచారి అన్నారు. శనివారం గ్రూప్ - 2 వాయిదా వేయాలని కోరుతూ శాంతియుతంగా బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ సత్యాగ్రహ దీక్షకు వెళ్తున్న వారిని అరెస్టు చేశారని తెలిపారు. దీక్షకు వెళ్లేందుకు సిద్ధమైన బీఎస్పీ జిల్లా నాయకులను కూడా ముందస్తుగా హౌస్ అరెస్టు చేసినట్టు తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో పట్టణ అధ్యక్షులు బొజ్జ నరసింహ, నవీన్ కుమార్, సాయి తదితరులు ఉన్నారు.

పెద్దవూర : గ్రూఫ్-2 పరీక్ష రద్దు చేయాలని సత్యాగ్రహ దీక్షకు వెళ్తున్న బీఎస్పీ నియోజక వర్గ ఇన్‌చార్జి అదిమల్ల వెంకటేష్‌ను శనివారం పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అక్రమ అరెస్టులను ఖండించారు.

మర్రిగూడ : బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గ్రూప్ 2 పరీక్షలు రద్దు చేయాలని కోరుతూ సత్యాగ్రహ దీక్ష చేపట్టాలని బీఎస్పీ శ్రేణులకు పిలుపునివ్వడంతో దీక్ష చేపట్టకుండా శనివారం మర్రిగూడ మండల బీఎస్పీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి సాయంత్రం విడుదల చేశారు. అరెస్ట్ అయిన వారిలో జిల్లా ఈసీ మెంబర్ పల్లేటి రవీందర్, మండల అధ్యక్షుడు నాగిళ్ల మారయ్య, గ్యార వెంకటేష్ తదితరులు ఉన్నారు.

తీరిన రోడ్డు కష్టాలు

నవతెలంగాణ-నాంపల్లి



మండలంలోని జాన్ తండా ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా గతుకుల రోడ్డుపై చేస్తున్న ప్రయాణ కష్టాలు నేటితో తీరిపోయాయి. ఉమ్మడి రాష్ట్రంలో నాంపల్లి మండలంలోని రాందాస్ తండా గ్రామపంచాయతీలో ఆవాస గ్రామాలుగా ఉన్న జాన్ తండా, దొరోనిగడ్డ తండాలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోక గ్రామాలకు సరైన దారి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు, కష్టాలు పడేవారు. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ఈ రోడ్డును బీటీ రోడ్డుగా మార్చడానికి ఒక కోటి 25 లక్షల రూపాయలు మంజూరు చేయించి గత జనవరి మాసంలో ఆయన చేతుల మీదుగా పనులు ప్రారంభించారు. మధ్యలో ఉన్న వాగుపై పైప్ కల్వర్టు నిర్మాణం చేసి, గ్రామంలో కొంత భాగం సిసి రోడ్డు మిగతాది తారు రోడ్డు వేసి పనులు పూర్తి చేసి నేటికీ రోడ్డును ప్రజలకు అనుకూలంగా అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. అదేవిధంగా జాన్ తండా నుండి దొరోనిగడ్డ తండా వరకు పనులు మిగిలి ఉన్న 0.4 కి.మీ రహదారికి కూడా ఎమ్మెల్యే మరొక 20 లక్షల మంజూరు చేయించారు. ఈ పనులు కూడా అతి తొందరలో ప్రారంభం అవుతాయని సర్పంచ్ సభావత్ కేస్లి తెలియజేశారు. ప్రభుత్వం ఈ రోడ్డు నిర్మాణం పూర్తి చేయడం పట్ల తండావాసులు ఆనందం వ్యక్తం చేస్తూ తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కేసీఆర్, శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డికి ధన్యవాదాలు

సభావట్ కేస్లి (సర్పంచ్, జాన్ తండా)



ఉమ్మడి రాష్ట్రంలో ప్రజాప్రతినిధులకు, అధికారులకు జాన్ తండాకు తారు రోడ్డు వేయాలని, వాగుపై బ్రిడ్జి నిర్మించాలని ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన ఫలితం లేకపోయింది. అప్పుడు ఈ రోడ్డులో ప్రయాణం చేయాలంటే నరకయాతన అనుభవించాల్సి వచ్చేది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జాన్ తండాను నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయడమే కాకుండా మా గ్రామానికి తారు రోడ్డు నిర్మాణంతో పాటుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలను మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సహకారంతో చేపట్టారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.



నాగార్జునసాగర్‌ను సందర్శించిన ఒరిస్సా హైకోర్టు జడ్జి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్‌ను ఒరిస్సా హైకోర్టు జడ్జి వీ.నరసింగ్ శనివారం సందర్శించారు. సాగర్ చేరుకున్న వీరికి డిటి శరత్ చంద్ర, నిడమనూర్ కోర్ట్ నాయబ్ అంజయ్య, స్థానిక ఎస్ఐ సంపత్‌గౌడ్, విజయవిహార్ మేనేజర్ ఎల్లస్వామి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం బుద్ధవనం సందర్శించి బుద్ధుని పాదాలవద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం నాగార్జునకొండను సందర్శించారు. వీరితో పాటు కోర్ట్ సిబ్బంది కాలిక్, టూరిస్ట్ గైడ్ సత్యనారాయణ తదితరులున్నారు.

డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఆటో నడిపేటటువంటి ప్రతి ఆటో డ్రైవర్ పోలీసులు సూచించిన నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్సై వీరబాబు అన్నారు. శనివారం పట్టణంలోని మార్కెట్ యార్డులో ఆటో డ్రైవర్లకు యూనియన్ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్ బండి కాయితాలు కలిగి ఉండాలని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దని మద్యం సేవించి ఆటోలు నడిపిన అధిక వేగంతో ఆటోలను నడిపిన చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రోడ్లపై ఎక్కడబడితే అక్కడ ఆటోలను నిలపరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

సెల్ ఫోన్ షాప్‌లో చోరీ

నవతెలంగాణ-చండూర్

స్థానిక బస్టాండ్ సమీపంలో ఉన్న ఓ సెల్ఫోన్ షాపులో చోరీ జరిగిన సంఘటన శనివారం మున్సిపల్ కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. స్థానిక బస్టాండ్‌లో రాత్రి ఓ సెల్ఫోన్ షాప్‌లో నాలుగు వేల రూపాయల నగదు, మరో నాలుగు సెల్ ఫోన్లు చోరీ జరిగినట్లు ఎస్సై సురేష్ తెలిపారు. షాప్ నిర్వాకుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

గొర్రెలు పంపిణీ

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల కేంద్రంలో శనివారం లబ్ధిదారులైన యాదవులకు గొర్రెలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి కన్వీనర్ బచ్చు రామకృష్ణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామిడి వెంకట రమణారెడ్డి, మర్రిగూడ గ్రామ రైతుబంధు అధ్యక్షులు బండ రమేష్, యాదవ సంఘం అధ్యక్షులు చాట వెంకటయ్య, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రాపోలు యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



'ఆర్ఎస్పీ అరెస్ట్ అప్రజాస్వామికం'

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ చేపట్టిన సత్యాగ్రహ దీక్షను భగ్నం చేసి, వందలాదిమంది పోలీసులతో బీఎస్పీ రాష్ట్ర కార్యాలయాన్ని దిగ్బంధం చేసి, ప్రవీణ్ కుమార్‌ని అరెస్ట్ చెయ్యడం అప్రజాస్వామికం అని బీఎస్పీ జిల్లా ఇన్చార్జ్ ఆదిమల్ల గోవర్ధన్ అన్నారు. శనివారం తెల్లవారుజామున ఆదిమల్ల గోవర్ధన్‌ని తన స్వగృహంలో అరెస్ట్ చేసి నార్కెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌కి తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేసేంతవరకు పోరాటం కొనసాగుతుందన్నారు. ఆరెస్ట్ అయినా వారిలో నకిరేకల్ అసెంబ్లీ ఇన్చార్జ్ మేడి ప్రియదర్శిని, నకిరేకల్ మహిళా కన్వీనర్ మర్రి శోభ, నార్కెట్‌పల్లి మండల అధ్యక్షులు చెరుకుపల్లి శాంతి కుమార్, రామన్నపేట మండల అధ్యక్షులు మేడి సంతోష్, చిట్యాల మండల అధ్యక్షులు గ్యార శేఖర్, విజయ్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడి పట్ల ఖండన

నవతెలంగాణ-దామరచర్ల

వేములపల్లిలో జర్నలిస్టులపై దాడి చేసి గాయ పరిచిన వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ దామరచర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం వాడపల్లి పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పీ.గోవిందరెడ్డి, గోపి మాట్లాడుతూ నియోజకవర్గంలో ని జర్నలిస్టుల కు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇళ్ల స్థలాలను పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రామాచారి, ఉదయ్, బాబు, శ్రీను, శేఖర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : వేములపల్లి మండల కేంద్రంలో జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై వెంటనే కేసు నమోదు చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ అడవిదేవులపల్లి మండల అధ్యక్షులు పోలు పుల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి గోళ్ళ మహేష్ మండల కేంద్రంలో మండల జర్నలిస్టులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల జర్నలిస్టులు మాట్లాడారు.

డీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని గోరింకలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో డీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎస్టీఎఫ్ జిల్లా బాధ్యులు తక్కెళ్ళపల్లి వెంకటేశ్వర్లు, డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.నాగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బీ.వెంకటేశం ఆధ్వర్యంలో డీటీఎఫ్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్‌కే.యాకూబ్ అలీ, పీ.భూపాల్, పీ.గోపాల్, పీ.నరసింహచారి, కే.నగేష్, సీహెచ్.వెంకటయ్య, జీ.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

15 థియేటర్లలో మహాత్మా గాంధీ చలనచిత్ర ప్రదర్శన

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



భారత స్వాతంత్ర వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాలలో భాగంగా ఈ నెల 14 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు రాష్ట్రంలోని సినిమా దియేటర్లలో జాతిపిత మహాత్మాగాంధీ చలనచిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించుటకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని, జిల్లాలో 15 థియేటర్లలో మహాత్మా గాంధీ చలన చిత్రాన్ని ప్రదర్శించేందుకు ఏర్పాట్లు చేసినట్లు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జే.శ్రీనివాస్ తెలిపారు. శనివారం మహాత్మా గాంధీ చలన చిత్ర ఉచిత ప్రదర్శనపై శనివారం సెల్ కాన్ఫరెన్స్ నిర్వహించి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముగింపు ఉత్సవాల సందర్భంగా కూడా దేశ స్వాతంత్రం కోసం ఎంతో పోరాడిన జాతిపిత మహాత్మాగాంధీ జీవిత చరిత్రను తెలియజేసే గాంధీ చిత్రాన్ని కేవలం విద్యార్థులకు మాత్రమే కాకుండా వారి తల్లిదండ్రులు, సాధారణ ప్రజలు కూడా వీక్షించే విధంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని తెలిపారు. 14 వ తేదీన ఉదయం 8 నుండి 11.30 గంటల వరకు చిత్ర ప్రదర్శన ఉంటుందని., 15 వ తేదీన ఇండిపెండెన్స్ డే సందర్భంగా, 20 వ తేదీన ఆదివారం కారణంగా చిత్ర ప్రదర్శన ఉండదని తెలిపారు.16 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1.30 గంటలకు వరకు చిత్ర ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ సెల్ కాన్ఫరెన్స్‌లో ఆర్డీఓలు రవి,చెన్నయ్య, శ్రీరాములు, డిఈఓ బిక్షపతి, డిపిఆర్ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సబ్బండ వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

- టీపీసీసీ జనరల్ సెక్రెటరీ చలమల్ల కృష్ణారెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ

సబ్బండ వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని టీపీసీసీ జనరల్ సెక్రెటరీ,కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. శనివారం మర్రిగూడ మండలంలోని కుదభక్షపల్లి, ఎలగవల్లి తండా, రాంరెడ్డిపల్లి, సరంపేట గ్రామాలలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉచిత వాగ్దానాలు ఇస్తూ కాలయాపన చేస్తుందని, ఉచిత వాగ్దానాలు ఇవ్వడంలో బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనన్నారు. యాత్ర విరామ సమయంలో ప్రెస్ మీట్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. విడతలవారీగా ప్రజా చైతన్య యాత్ర కొనసాగుతుందని తెలిపారు. మునుగోడులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముద్ద నరసింహగౌడ్, మునుగోడు నియోజకవర్గ కోఆర్డినేటర్ యార్నేని అనిత, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బేత వెంకటేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క తిరుపతయ్య, ఉపాధ్యక్షులు వెన్నమనేని సుధాకర్ రావు, ప్రధాన కార్యదర్శి సిద్దాపురం జంగయ్య, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ సిరిపంగి శ్రీనివాస్, మాధగోని కృష్ణయ్య సిద్దాపురం జంగయ్య, బన్సీలాల్ శ్రీను నాయక్, దేవేందర్, ఖదీర్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ పెంచకుంటే- ఓటు వెయ్యం

- స్టిక్కర్లు ఆవిష్కరణ
- కేంద్రానికిటాప్రా హెచ్చరిక

నవతెలంగాణ - భువనగిరి

ప్రస్తుతం అమలు చేస్తున్న పెన్షన్ ను పెంచాలని, లేనిచో కేంద్ర ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో ఓట్లు వేయబోమని టాప్రా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. కృష్ణమూర్తి హెచ్చరించారు. శనివారం స్థానిక టీచర్స్ కాలనీలో నో ఇంక్రీజ్ ఇన్ పెన్షన్ – నో ఓట్ స్టిక్కర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో స్టిక్కర్లను ఆవిష్కర చేసి భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తామన్నారు. జిల్లా అధ్యక్షులు కడారు రమేష్ బాబు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఎం. కృష్ణారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్. అరుణ, జిల్లా గౌరవాధ్యక్షులు పోలి శంకర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్టా భాస్కర్ రెడ్డి, బొమ్మకంటి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు డి. బాల నర్సయ్య, మాటూరి బాలేశ్వర్ లు పాల్గొన్నారు..

ఈపేపర్

ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

నవ తెలంగాణ- అడ్డగుడూర్

మండలం పరిధిలోని మానాయికుంట గ్రామంలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ జెండా ఆవిష్కరణ చేశారు . ఈ కార్యక్రమంలో నాయకులు సి హెచ్ వంశీ , జే నరేష్,ఎం పవన్ బాబు, ఎస్ సుమంత్ ,యు వంశీ, తదితరులు పాల్గొన్నారు.

ఈపేపర్

అసెంబ్లీ ఎన్నికలపై సన్నాహక సమావేశం

నవతెలంగాణ -ఆలేరు రూరల్

మండలంలోని కొలనుపాక గ్రామంలో బీజేపీ బూత్ స్థాయిల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర నాయకులు సుధ గాని హరిశంకర్ హాజరై మాట్లాడారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ ,ఒట్టిపల్లి శ్రీనివాస్ ,మండల పార్టీ అధ్యక్షుడు దూసరి రాఘవేంద్ర ,సీనియర్ నాయకులు సోమిరెడ్డి, శ్రీనివాస్ ,మాధవరెడ్డి, భాస్కర్ గౌడ్ ,కిషోర్, తదితరులు పాల్గొన్నారు..

22న నిర్వహించే ఆలేర్ నియోజకవర్గస్థాయి సదస్సును జయప్రదం చేయండి

ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రకాష్ ,ఉపేందర్

నవతెలంగాణ - ఆలేరుటౌన్

ఈనెల 22న ఆలేర్ పట్టణంలోని వైయస్ ఎన్ గార్డెన్ లో నిర్వహించనున్న నియోజకవర్గస్థాయి సదస్సునుజయప్రదంచేయాలని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సురుపంగా ప్రకాష్, వనం ఉపేందర్ కోరారు. శనివారం' పట్టణ కేంద్రంలో విజయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. వికలాంగులకు పింఛన్ రూ. 10వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సుకు నియోజకవర్గంలోని వికలాంగులు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బొల్లెపల్లి స్వామి, విజయ్ కుమార్, బొమ్మ కంటి లక్ష్మీనారాయణ, ఎలగందుల రాములు ,గ్యార అశోక్, నరేష్ రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేయాలని సత్యాగ్రహ దీక్షను పిలుపునిస్తే పోలీసులు గృహ నిర్బంధం చేయడాన్ని నిరసిస్తూ ఆ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆందోజు శంకరాచారి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు.నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులను అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్ చౌటుప్పల్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ ఆందోజు శంకరాచారి,సీనియర్ నాయకుడు మన్ను నరసింహ, నల్గొండ జిల్లా మహిళ కన్వీనర్ పోకల ఎలిజబెత్, నియోజకవర్గ అధ్యక్షులు గండ్ర నాగేంద్రబాబు, బీఎస్పీ నాయకులు పల్లె లింగస్వామి,కత్తుల పరమేష్, చౌటుప్పల్ మండలాధ్యక్షులు తగరం సుభాష్ చంద్రబోస్, నారాయణపురం అధ్యక్షులు వంగూరి శ్రీశైలం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



కేటీఆర్‌ని కలిసిన జెడ్పీటీసీ

నవ తెలంగాణ-చండూరు

చండూర్ రెవెన్యూ డివిజన్ త్వరగా మంజూర్ చేయాలని చండూరు జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం పోచంపల్లి లో చేనేత వారోత్సవాల సభలో కేటీఆర్ ని కలిసి విన్నవించారు. మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించి త్వరలో చేస్తామని చెప్పినట్లు జడ్పిటిసి తెలిపారు. అనంతరం మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

రజక వృత్తిదారులకు పింఛన్లు ఇవ్వాలి

నవ తెలంగాణ -బొమ్మలరామారం

రజక వృత్తిదారులకు పింఛన్లు ఇవ్వాలని రజక సంఘం అధ్యక్షులు తుంకుంట గణేష్ కోరారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. రజక వృత్తిదారులకు పింఛన్లు ఇవ్వాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు వడ్లకొండ రమేష్, ప్రధాన కార్యదర్శి అనిల్, కోశాధికారి భాస్కర్, కార్యదర్శి సాయి, సభ్యులు కేశనాగులు, శ్రీకాంత్, వినోద్, వినయ్, సంజు,ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

తుమ్మల నరసయ్య మృతి పట్ల సానుభూతి

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు తుమ్మల నరసయ్య యాదవ్ 74 నిన్న హఠాత్ మరణాన్ని తెలంగాణ గెస్ట్ ఆఫీసర్స్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మన్నేబోయిన కృష్ణ యాదవ్ ప్రగాఢ సానుభూతి తెలిపినట్లు డి పి ఆర్ ఓ ఒక ప్రకటనను శనివారం విడుదల చేశారు. తుమ్మల నరసయ్య పాత నల్గొండ జిల్లా వలిగొండ మండల ఆరూర్ గ్రామంలో గత 30 సంవత్సరాల నుంచి ఎంపీపీగా , సర్పంచ్ గా మీద సేవలను అందించి మరియు బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవలందించిన ఘనత నర్సయ్యకే దక్కుతుందని గ్రామ ప్రజలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ యాదవ్, భారతి యాదవ్, హరికృష్ణ యాదవ్, దుర్గా మాధవి యాదవ్ లు పాల్గొన్నారు.



హాస్పిటల్ నిర్మాణాన్ని వేగవంతం చేయండి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ ఏరియా ఆస్పత్రి నిర్మాణాన్ని వేగవంతం చేయాలని పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీవీ.చారి, పిఒడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి పజ్జూరు ఉపేంద్ర డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి సమగ్ర సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రస్తుత ఆస్పత్రిలో డ్రైనేజీ వ్యవస్థ దారుణంగా ఉండటంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఎమ్మారై, సిటీ స్కాన్ ఏర్పాటు చేయాలని, అన్ని రకాల పరీక్షలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో డీఎంహెచ్ఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు మామిడోజు వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు చెరుకు సైదులు, నగేష్, చిరంజీవి, నర్సింహా, సురేష్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గొంగిడి సునీతకు కృతజ్ఞతలు

నవ తెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని కాజీపేట గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయడానికి కృషిచేసిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని శనివారం గ్రామస్తులు యాదగిరిగుట్ట వారి నివాసంలో కలిసి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల కు చెందిన సుమారు 150 మంది నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు శ్యామ్ రెడ్డి, పాపిరెడ్డి, శ్రీవర్ధన్ రెడ్డి, పల్లెపాటి శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, జనార్ధన్ రెడ్డి ,బాల్ రెడ్డి,శేఖర్,గణేష్ రాజు కిష్టయ్య నవీన్ మధుసూదన్ రెడ్డి నారాయణ బాల్రెడ్డి రవీందర్ రెడ్డి నరసింహారెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సునీతకు సన్మానం

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత ఇటీవల 1 వ,వార్డు లో పద్మశాలి భవనం కు నిధులు మంజూరు చేయగా , కాలనీవాసులు, క్యాంపు కార్యాలయం ఆవరణలో శనివారం శాలువాతో ఘనంగా సన్మానించారు.స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్‌వి. శంకరయ్య, బిఆర్ఎస్ అధ్యక్షులుపుట్ట మల్లేశం, మార్కెట్ డైరెక్టర్ కుండే సంపత్ , చింతకింది. మురళి, కటకం. మల్లేశం, నరసింగరావు,రంజిత్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.